


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17 జూన్ 2025 13 పేజీలు


# పంట మార్పిడి ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం
- 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ
- రైతుల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు
- రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి

2లో





# మా పార్టీ లోపాలను సవరించుకుంటాం

- మా మీద ఎవరైనా దాడికి వస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటాం
- కేసీఆర్ కేటీఆర్‌లకు నోటీసులిచ్చి వేధింపులకు పాల్పడుతున్నారు
- వేధింపులకు భయపడేది లేదు
- అందరిని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మా పార్టీ లోపాలను సవరించుకుంటామని, మా మీద ఎవరైనా దాడికి వస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటాం అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లిలో గల నవ దుర్గా ఆలయం రెండో వార్షికోత్సవానికి కవిత హాజరై స్థానిక మహిళలతో కలిసి కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కవితకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ నవదుర్గ దేవాలయ అభివృద్ధికి ఎంపీ దామోదర్ రావు ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు ఇచ్చారని, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ మరో రూ.10 లక్షలు ఇచ్చారన్నారు. వానాకాలం పంట సీజన్ మొదలైంది రైతులు రైతు భరోసా సాయం కోసం (మిగతా 2లో)

## వేములవాడ రాజన్న సన్నిధిలో
# అభివృద్ధికి శ్రీకారం

- సమాంతరంగా ఆలయ, పట్టణ అభివృద్ధి
- ప్రారంభమైన రోడ్డు వెడల్పు పనులు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ రాజన్న సన్నిధిలో అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆదివారం నుండి పట్టణంలో ఎన్నో రోజులుగా (మిగతా 2లో)




## రాజన్న సేవలో ఎస్సీ, ఎస్టీ
# సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి స్వామి వారికి కోడెమొక్కు చెల్లించుకొన్న అనంతరం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కల్యాణ మండపంలో మంత్రి, విప్‌లకు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వ దించారు అనంతరం ఆలయ ఈఓ రాధ బాయ్ శేష్ వస్త్రం అందించి, లడ్డు ప్రసాదంతో పాటుగా స్వామి వారి చిత్రపటంను అందజేశారు.

## మావోయిస్టులు ఏం చెబుతారో
# వినేందుకైనా శాంతి చర్చలు జరపండి

- భారతదేశంలో జీవించే హక్కు కోసం పోరాడే దుస్థితి
- అడవి పై, ఆ సంపదపై ఆదివాసీలకే హక్కు
- అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క

2లో

**సూర్య-గోదావరిఖని:**



# పంట మార్పిడి ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పంట మార్పిడి విధానం ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికలో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామ కృష్ణా రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించ లేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9



వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు.

రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు భూ సారం పెరుగుతుందని అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జోన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమానికి గన్నేరువరం మండలం మాదాపూర్ రైతు వేదిక నుండి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, చొప్పదండి రైతు వేదిక నుండి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరయ్యారు. మొగ్ధంపూర్ రైతు వేదిక నుండి అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్,ఆర్డీవో మహేశ్వర్ హాజర ంకాగా దుర్శేడు రైతు వేదిక నుండి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కమాన్ పూర్ రైతు వేదిక నుండి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చామనపల్లి రైతు వేదిక నుండి గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం హాజరయ్యారు.

## మావోయిస్టులు ఏం చెబుతారో వినేందుకైనా

# శాంతి చర్చలు జరపండి

**సూర్య-గోదావరిఖని:**

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులు ఏం చెబుతారో అనే విషయాలనైనా కనీసం తెలుసుకునేందుకు వారితో శాంతి చర్చలు జరపాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని భాస్కర్ రావు భవన్ లో ఆపరేషన్ కగార్ నిరసనగా నిర్వహించిన సభలో సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు గుర్రం విజయ్ కుమార్, న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ తో కలిసి ఆమె మాట్లాడరు. భారతదేశంలో రాజ్యాంగ ఉల్లంఘన, కోర్టుల ఉల్లంఘన జరుగుతుందని రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన నాయక ులు ఆ రాజ్యాంగాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో జీవించే హక్కు కోసం పోరాడే దుస్థితి ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం అధీనంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి, అక్కడ జరుగుతున్న పరిణామాలు, విధ్వంసం, మావోయిస్టు నేతల హత్యల పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని విమలక్క డిమాండ్ చేశారు. సాయుధ పోలీసు బలగాలను వెనక్కి రప్పించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆమె సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్



పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వారు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్య వాతావరణం నెలకొంటుందని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండాలని, తాము చేసేటువంటి నిరసన ప్రదర్శన, సమావేశానికి ఆటంకాలు, అడ్డంకులు కలిగించడం సరికాదని అన్నారు. ఆదివాసీలు చేస్తున్న పోరాటం న్యాయమైనదని, వనరులు, పర్యావరణ విధ్వంసాన్ని వారు అడ్డుకుంటున్నారని, వాటిని కాపాడడాన్ని కూడా నేరంగా చిత్రీకరించడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అడవి మీద హక్కు ఆదివాసీలకే ఉంటుందని, అడవి సంపదపై కూడా వారికి హక్కు ఉంటుందని, ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు అటవీ సంపదను దోచి పెట్టాలని చూస్తే ప్రజా సంఘాలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించారు. ఆదివాసీలు లేకుండా చేయాలనే కుట్రకు కేంద్ర ప్రభుత్వం తెరలేపిందని, సంవత్సర కాలం నుండి ఇప్పటి వరకు 540 మంది భారత విప్లవ నేతలను, అమాయకులైన ఆదివాసులను కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు, అమాయక గిరిజనులపై క్రూర దాడులు జరిపి భయానక నరమేధాన్ని కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తోందని, ఇప్పటికైనా ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని విమలక్క డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు కూలీ సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, ఆలిండియా కేత్ మజూర్-కిసాన్ సభ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమారస్వామి, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, వీరసం బాలసాని రాజన్న, సిపిఐ జిల్లా అధ్యక షులు తాండ్ర సదానందం, ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్, సింగరేణి ఉద్యో గుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వమి, పట్లోళ్ల నాగిరెడ్డి, వెల్తురు సదానందం, ఏఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రాయమల్లు, రామూర్తి, టి.రత్నకుమార్, జి.అంజయ్య, ఎం.పోషమల్లు, జి.రాములు, పల్లె లింగయ్య, ఎల్ .భీమన్న, డి.లచ్చన్న, బి.కాంతాయ, ఎస్.లావణ్య, తదితరులతోపాటు పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మా పార్టీ లోపాలను సవరించుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమేరైతు భరోసా ఇచ్చింది. అది కూడా 60 శాతం మంది రైతులకే ఇచ్చింది. మిగిలిన 40 శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలి అన్నారు. నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా. రైతులందరికీ ఇస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరినీ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది అని కవిత ఆరోపించారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసిందని, పింఛన్లు పెంచలేదు, మహిళలకు రూ.2,500 ఇవ్వలేదు, ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసింది అని విమర్శించారు. హామీల అమలు పై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని మా పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు లకు నోటీసులు ఇచ్చి ఈ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోంది అన్నారు. మొన్ననే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ ని విచారణ చేసింది, ఈ రోజు కేటీఆర్ ని ఏసీబీ విచారిస్తోంది, మేం వేధింపులకు భయపడే వాళ్ళం కాదు, కేటీఆర్ విచారణకు హాజరయ్యారు, కేటీఆర్ విచారణ సందర్భంగా ఈ ప్రభుత్వం తెలంగాణ భవన్ తాళం వేయడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా కార్యకర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణం అన్నారు. వారి వెంట మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఉన్నారు.

## వేములవాడ రాజన్న సన్నిధిలో అభివృద్ధికి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయన్నారు. 80 ఫీట్స్ రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయని, నవంబర్ 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 8 మంత్రుల సమక్షంలో 76 కోట్లతో ఆలయ విస్తరణ,47 కోట్లతో రోడ్డు వెడల్పు కోసం, 35 కోట్లతో అన్న సత్ర నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 50 కోట్లు, 25-26 బడ్జెట్లో 100 కోట్లు రాజన్న ఆలయ, పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధి,పట్టణ అభివ్రుద్ధి సమాంతరంగా చేస్తున్నాం అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభా కు అనుగుణంగా పట్టణ అభివృద్ధిని చేస్తామనీ, 30 సంవత్సరాలుగా ప్రజలు కోరుకుంటున్న రోడ్డు వెడల్పు, ఆలయ అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు తీసుకుపోతున్నామనీ పేర్కొన్నారు. గత ప్రభుత్వం లాగా కేవలం శంకుస్థాపనలకు పరిమితం కాకుండా పనులు ప్రారంభం చేస్తున్నామన్నారు. వేములవాడ ఆలయాన్ని 4 ఎకరాల్లో విస్తరణ చేయడం కోసం శృంగేరి పీఠనికి 4 సార్లు వెళ్లి వారి సూచనలు సలహాలు తీసుకొని ఆలయ అభివృద్ధి పై ముందుకు పోతున్నాం అన్నారు. భవిష్యత్తులో కూడా రాజన్న ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చిస్థానానికి పేర్కొన్నారు. మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే రాజన్న భక్తులకు మెరుగైన వసతులు శీఘ్రదర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తామన్నారు. కేసీఆర్ గతంలో రాజన్న ఆలయ తంతేల మీద ఇచ్చిన మాట తప్పడన్నారని, కేసీఆర్ నా లగ్గం ఇక్కడే అయ్యింది అని నా అత్తగారు కోదురుపాక అని ప్రజలను మభ్యపెట్టి, తక్షణమే 100 కోట్లు విడుదల చేస్తానని హామీ ఇచ్చి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాజన్న ఆలయ%శీ% ఎలా ఉందో ప్రస్తుతం కూడా అలానే ఉందని, ఒక్క ఇటుక తీసి పెట్టలేదని, వారు రంగురంగుల బ్రోచర్లలో మాత్రమే అభివృద్ధి చూపెట్టారన్నారు. 3 వ బ్రిడ్జి లేకున్నా ఉన్నట్లు వారు వీడియోల్లో చూపెట్టారని, నేడు ప్రజా ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరుగుతుందన్నారు. రోడ్డు వెడల్పులో భూములు కోల్పోతున్న వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. భూ నిర్వాసితుల త్యాగాన్ని ఎట్టి పరిస్థితుల్లో మరువమనీ, గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న దుకాణదారులకు ప్రభుత్వం చేదోడువాదోడుగా ఉంటుందన్నారు. భక్తులకు పట్టణ వాసులకు ఇబ్బంది తలెత్తకుండా ముందుకు పోతున్నాం అన్నారు. అనాడు పిసిసి అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలకు నేడు అడుగులు పడుతున్నాయని, భవిష్యత్తులో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని స్పష్టం చేశారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17 జూన్ 2025 3


# స్నేహం ముసుగులో హత్య...

**- ఇద్దరు నిందితులు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు - ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ విషయంలో గొడవలు**

**- వీడిన లింగన్నపేట హత్య కేసు మిస్టరీ - వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ఈ నెల 13న జరిగిన మెండే సతీష్ దారుణ హత్య కేసులో ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సోమవారం ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన మృతుడు మెండే సతీష్,నర్మాల పవన్ కుమార్, భీమయ్య గారి రాజశేఖర్‌లు ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు స్నేహితులు. వీరు ముగ్గురు కలిసి సుతారి పని (తాపి మేస్త్రి) పనికి వెళ్లేది. మెండే సతీష్ తన అవసరాలకు రాజశేఖర్ వద్ద డబ్బులు తీసుకొని ఇచ్చే విషయంలో, గతంలో కూడా ఇన్‌స్టాగ్రామ్ లో రీల్స్ విషయంలో వీరి ముగ్గురికి పలుమార్లు గొడవలు జరిగాయి. పవన్ కుమార్



కు సంబంధించిన వ్యక్తులను సతీష్ అసభ్యకరంగా మాట్లాడాడని కుట్ర పెంచుకున్న ఇద్దరు ఎలాగైనా సరే సతీష్‌ను చంపాలని ముందుగానే అనుకున్నారు. ఈ నెల 13న లింగన్నపేట గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ సమీపాన కాలువ పక్కన పవన్ కుమార్ సతీష్‌లు ఇద్దరు దావత్ చేసుకున్నప్పుడు పవన్ కుమార్‌ను అతని సంబంధీకుల గురించి అసభ్యకరంగా మాట్లాడడంతో ఇట్టి విషయాన్ని పవన్ కుమార్ భీమయ్య గారి రాజశేఖర్‌తో ఫోన్లో చెప్పగా రాజశేఖర్ పవన్‌ని మెండే సతీష్‌ను చంపేయు మనం ఎలాగో చంపుదామని ముందే అనుకున్నాం కదా ఇప్పుడు సమయం దొరికింది అని చెప్పగా పవన్ కుమార్ బీర్ బాటిల్‌తో సతీష్ తలపై, మెడపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వీరి వద్ద నుండి బీరు బాటిల్ ముక్కలు ఒక ద్విచక్ర వాహనం రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. హత్య కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి చిన గంభీరావుపేట ఎస్సై ప్రేమానందం, ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్, పోలీస్ సిబ్బందిని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

**- అవినీతి ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేయాలి**

**- ఎంపీడీవో కార్యాలయం ముందు బీజేపీ నాయకులు నిరసన**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య, గంభీరావుపేట**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని అవినీతి ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ముందు స్థానిక బిజెపి నాయకులతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎంపీడీఓ రాజేందర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి రాష్ట్రానికి అర్హులైన పేదలందరికీ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో ఇండ్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ



రాష్ట్రానికి గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్‌ల పేరు మీద లక్షల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం దండుకుందన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గ్రామ కమిటీలను నియమించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రార్థన మందిరాలకు ఎలా మంజూరు చేస్తారని మండిపడ్డారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలి కానీ అనర్హులకు పెద్ద మొత్తంలో ఇల్లు మంజూరు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వెంటనే అధికారులు స్పందించి జాబితాలో నుండి అనర్హులను తొలగించి అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు 10 ట్రాక్టర్ల ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పి, ఒక్కొక్క ట్రిప్పుకు 4000 దండుకుంటున్నారని అన్నారు. అవినీతికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గంట అశోక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాజిద హుస్సేన్, సీనియర్ నాయకులు దేవేందర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, నర్సింలు, మల్లేష్, విగ్నేష్, దేవేందర్, నర్సింలు, పుల్యా శ్రీనివాస్, ప్రశాంత్, తోక స్వామి, దుర్గేష్,శ్రీధర్, దేవేందర్, భాస్కర్ నాయక్, రాజేష్, వెంకటేష్, ప్రశాంత్ రావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ వట్టెంలా గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం చేయించారు. దీనికి దాతలు బొల్లం కమలాకర్ రెడ్డి రమ్యలు స్లైట్స్, పెన్సిల్స్ పిల్లలకు బహుకరించారు.8 మంది పిల్లలని కొత్తగా అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో వట్టెంలా గ్రామ కార్యదర్శి కృష్ణ మోహన్,స్కూల్ హెచ్ఎం టీచర్ ఉమా,అంగన్వాడి టీచర్ ఏ. జ్యోతి, భాగ్య, ఐకెపి వివోలు, తల్లులు, పిల్లలు ఆయమ్మ పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ స్వాగతం

**సూర్య, వేములవాడ**



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రభుత్వ విప్, వేముల వాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వాగతం పలికారు. మంత్రి ఆదివారం వేములవాడ ఆలయానికి విచ్చేయగా, విప్, కలెక్టర్ ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేశారు. మంత్రి వేములవాడలో ఆదివారం రాత్రి బస చేసి సోమవారం ఉదయం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఇన్చార్జి ఈవో, ఎస్‌డిసి రాధాబాయి,సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,స్థానిక అధికారులు, ప్రజాప్రతి నిధులు ఉన్నారు.

## హరీష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా**

**సూర్య, బోయినిపల్లి**



మండలం తడగొండ గ్రామానికి చెందిన కుంటాల హరీష్ మృతిచెందగా వారి కుటుంబసభ్యులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి, కుటుంబాన్ని రెండు రోజుల లోగా ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్,తడగొండ మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, ఎండి బాబు, మెరుపుల మహేష్, మండల కాంగ్రెస్ నాయకులు కట్ల లచ్చయ్య, పిట్టల రమేష్, ఎండి మహ మ్మద్, కట్ల బాబు, కేశవరెడ్డి, రఫీ,ముదం శీను, కొండ శంకరయ్య, కాడే భాస్కర్, వినయ్, శంకర్, కల్లేపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## యోగ దినోత్సవంలో భాగంగా 2కె యోగావాక్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ ఆధ్వర్యంలో 2కే యోగావాక్‌ను నిర్వహించారు. యోగ దినోత్సవంలో భాగంగా స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు యోగ వాక్ చేస్తూ ప్రజలకు యోగాపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సహాయ నోడల్ అధికారి డాక్టర్ సౌమిని,డాక్టర్ లు శ్వేతా,కళ్యాణి,డిపిఎం తిరుపతి, డిఎంహెచ్ సి నయామ,డాక్టర్ బెయల కుమార్,సాయిదీప్తి,ఫార్మసిస్ట్ ప్రవీణ్ కుమార్ ఎస్ఎన్ఓ,పిటిఎస్ లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ యోగ శిక్షకులు బి.శ్రీనివాస్,టి.సప్న,ఎలిగేటి కృష్ణ,ఆశా వర్కర్స్, ప్రజలు పాల్గొన్నారు.

## సిఎం సలహాదారుని కలిసిన పర్శ హన్మాండ్లు

**సూర్య, గంభీరావుపేట**



ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని బీసీ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలు, సమస్యలను వేం నరేందర్ రెడ్డి దృష్టికి పర్శ హన్మాండ్లు తీసుకెళ్లారు. సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి సహకారంతో సిరిసిల్ల నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేపడుతు సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు అమలు అయ్యేటట్లు చూడాలని వేం నరేందర్ రెడ్డి సూచించారు.

## బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప సభ

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో తిప్పాపురంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ 11 ఏళ్ల మోడీ పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే రైతాంగ అభివృద్ధి, డిజిటల్ భారత్ వైపు ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రసాద్ పథకం ద్వారా త్వరలో రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని, మొన్నటికి మొన్న దేశ రక్షణ కొరకు మహిళల్ని సైతం ఆపరేషన్ సింధూరం ద్వారా నారి శక్తిని ప్రపంచానికి తెలియజేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మార్త సత్తయ్య మాట్లాడుతూ 11 సంవత్సరాలలో మోడీ పాలనలో దేశంఎన్నో విధాల అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలందరికీ కూడా సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పాపురం వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# ధ్వంసం చేసిన బురుకుంటా మత్తడి కట్ట

**- ఆక్రమించుకున్న ఓ వ్యక్తి - ఏళ్ళ తరబడి అధికారుల చుట్టు తిరుగుతున్న చుట్టుపక్కల రైతులు**

**- జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పురుగు మందు డబ్బాలతో నిరసన తెలిపిన రైతులు**

**సూర్య కొడిమ్యాల**

సోమవారం.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలో కొండాపూర్ శివారులో బురుకుంటా కట్టపై నుండి దారిని ఉపయోగిస్తూ వృత్తిరిత్య వ్యవసాయం చేసుకుంటు ఉండే రైతు కుటుంబాలు కాగా, బురుకుంట కట్టకు అనుకోని అలాగే కుంట మత్తడి కట్టడాలు ఉన్న భూమిని రెండూ వేల పందోమ్మిదిలో అదే గ్రామానికి చెందిన సబ్బణవేణి వనిత భర్త అంజయ్య అనువారు కొనుగోలు చేసి మత్తడి నుండి వరద నీరు పోకుండా అడ్డు పోసిన మట్టి అలాగే బండ రాళ్ళు అడ్డుగా వేశారని ఫలితంగా చెరువు కట్ట తెగి పోయి మాకు వెళ్ళడానికి దారిలేకుండా అవుతుందని అలాగే కట్ట కింద గల మా పొలాలకు వరద వెళ్లి నష్టపోతామణి కలెక్టర్‌కి ప్రజావాణిలో దరఖాస్తు చేయగా స్పందించిన ఇరిగేషన్ అధికారులు జేసీబీతో అడ్డుగా వేసిన మట్టిని, బండరళ్ళను నీరు మత్తడి నుండి వెళ్లే విధంగా చేశారాని. అది జిర్ణించు కోలేని సబ్బణవేణి అంజయ్య భార్య వనిత అదే రోజు రాత్రి జేసీబీతో కట్ట ద్వంసం చేయగా ఇరిగేషన్ అధికారులు అలాగే ఎస్ఐ ఉదయం పరిశీలించి వారి ఇరువురిపై ఇరిగేషన్






నిబంధనల ప్రకారం కేసు నమోదు చేశారాని. అనంతరం కట్ట మరమ్మతు చేయడానికి అధికారులు రాగ వారిని మీరు ఈ కట్ట మరమ్మతు చేసినట్లు అయితే పురుగుల మందు తాగుతా అని బెదిరించడంతో అధికారులు వెళ్లిపోయారని. కట్ట మరమ్మతు చేయకపోతే కట్ట కింద గల మా పొలాలు వరద పెట్టి ఇసుకకతో నిండి చాలా నష్ట పోతాం అని కొన్ని నెలలుగ అధికారుల చుట్టు తిరుగుతున్న తమకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుమందుల డబ్బాలతో నిరసన తెలియజేశారు.

ఈ కుంట మరమత్తు చేయకపోతే మా జీవితకాలం పొలాలు చేయరాకుండా నష్టం జరిగే విధంగా ఉద్దేశ్యపూర్వకంగా కట్ట ధ్వంసం చేశారాని. అధికారులు మాకు తగిన న్యాయం చేయాలనీ కొన్ని నెలలుగా అధికారుల చుట్టు తిరుగుతున్నాం అని అయిన మాకు ఎలాంటి న్యాయం జరగడం లేదని మేము గత అరవై ఐదు సంవత్సరాలనుండి ఇదే కట్టను దారిగ వాడుకుంటు మా పొలాలు చేసుకుంటున్నామని మా భర్త వాళ్ళ తండ్రి కాలం నుండి ఇలాగే కట్ట మీది నుండి వెళ్తున్నామని గత మూడేళ్ళ క్రితం సబ్బణవేణి వనిత భర్త అంజయ్య, కుంట మత్తడి ఉన్న భూమిని కొనుగోలు చేసి ఇది నా పట్టా అని మీరు నడవడానికి వీలులేదని ఇలా ఎన్నో సార్లు గొడవ చేశారని చట్ట ప్రకారం ఏళ్ళ నుండి ఉన్న చెరువు ఉన్నందున నక్షలో ఎక్కించి మాకు న్యాయం చేయాలనీ వేడుకుంటున్నానని అన్నారు.



**- రేగుల దేవవ్వ**
**కట్ట కింద రైతు**

బురుకుంట చెరువు ఏళ్ళ నుండి వాడుకలో ఉంది అని గతంలో చెరువు మరమ్మతులు కూడ గవర్నమెంట్ నిధులతో చేశామని. సబ్బణవేణి వనిత భర్త అంజయ్య అను వాళ్ళు రెండూవేల పద్దొమ్మిది లో చెరువు కుంట ఎఫ్ టీ ఎల్ పరిధిలో గల భూమి కొనుగోలు చేసి చెరువు నీరు మత్తడి నుండి పోకుండా అలాగే కట్ట ద్వంసం చేయగ వారిపై కేసు నమోదు చేశామని వారు కోర్టుకు వెళ్లారని దానివల్ల కోర్టు ఆదేశాల ప్రకారం నిర్ణయం తీసుకుంటామని, చెరువు లో గాని చెరువు ఎఫ్ టీ ఎల్ లో ఉన్న భూయజమానులు ఎలాంటి పట్టా ఉన్న నీటిని మల్లించే అధికారం లేదని నీరు లేనపుడు పంట వేసుకొనే వెసులుబాటు ఉందని తెలియజేశారు.

**- ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఈ**
**తాటిపల్లి శ్రీనివాస్ రావు గుప్తా**

# పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావులు విచ్చేసి 13 లక్షల 60 వేల 500 రూపాయల విలువ గల 34 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల



అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని కులగణన త్వరగా చేపట్టి రాబోయే ఎన్నికల్లో కులగణనకు అనుకూలంగా రిజర్వేషన్లు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**సూర్య - కథలాపూర్**

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవిలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు న్యావనంది శేఖర్ పటేల్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆత్యాధిక జనాభా కలిగి ఉన్న మున్నూరు కాపు వర్గానికి మంత్రి వర్గంలో చోటు లేకపోవడం అవమానించడమేనని అన్నారు. ఇప్పటికైనా త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మున్నూరు కాపు వర్గానికి చెందిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానంను కోరారు.

## ప్రజావాణికి 59 ధరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 59 పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి అర్బన్ బ్యాంకు పాలక వర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలక వర్గం ఎన్నిక సోమవారం జరిగింది. ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారి, జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర సహకార ఎన్నికల సంఘం ధృవీకరణ అనంతరం నూతన పాలక మండలి ఎన్నిక ఫలితాలను వెల్లడిస్తారు.

## లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ పూర్తి చేయండి

**- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మండలం లక్ష్మీపూర్‌లో ఏర్పాటు చేస్తున్న సీడ్ ప్రాసెస్ యూనిట్‌ను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కోరారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియాకమైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని సోమవారం మంత్రి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాష్ట్రంలో విత్తనాల విషయంలో నాణ్యత పాటించాలని సీడ్ కంపెనీ వారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ మంజూరై చాలా సంవత్సరాలు గడుస్తుంది అని,సీడ్ ప్రాసెస్ యూనిట్ పాత బకాయిలు మంజూరు చేసి,సీడ్ ప్రాసెస్ యూనిట్ ను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని కోరగా వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు. వెంట గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ, మోహన్ రెడ్డి ఉన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించుకోవడానికి భూభారతి

**సూర్య,రాయికల్**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సుల కార్యక్రమం రాయికల్ మండలం లోని ఇటిక్యాల,ఒడ్డే లింగాపూర్ గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య,దేవదాస్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను తీసుకున్నామని, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని వారు అన్నారు. అన్ని గ్రామాల కంటే ఎక్కువగా ఇటిక్యాల గ్రామంలో దరఖాస్తులు వచ్చాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది, మహిళా సిబ్బంది, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 17 జూన్ 2025




## సింగరేణి వ్యాప్తంగా పి.ఆర్.పి బోనస్ చెల్లించకపోవడంపై వెల్లువెత్తిన

# "అధికారుల" ఆగ్రహం

-సింగరేణి అధికారుల 'ప్రతిభ' కు పట్టం ఎప్పుడు?

-పి.ఆర్.పి ఇవ్వడానికి ఇంత జాప్యం ఎందుకు!

-అంతర్గతంగా మదనపడుతున్న 'అధికారులు' బహిర్గతమయ్యారు



**సూర్య, సెంటినరీ కాలనీ**

సూర్య ఎఫెక్ట్

సింగరేణి సంస్థ కోసం అహర్నిశలు శ్రమించే అధికారులు పర్ఫామెన్స్ రిలేటడ్ పే (పి.ఆర్.పి) డబ్బులు యాజమాన్యం చెల్లించకపోవడంపై అంతర్గతంగా మదనపడుతున్న 'అధికారులు' సోమవారం బహిర్గతమయ్యారు. సింగరేణి వ్యాప్తంగా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా(సిఎంఓఏ) అధికారుల సంఘం అద్వర్యంలో మొదటి విడతగా తమ నిరసనలో భాగంగా అన్ని ఏరియా జీఎంలకు వినతిపత్రం అందజేశారు. అధికారుల వేతనాల్లో భాగమైన 2022-23 పి.ఆర్.పి చెల్లింపు, కోల్ ఇండియాలో 2023-24 పి.ఆర్.పి చెల్లింపుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా వెలువరించడం, ఉచిత విద్యుత్తు, ఐఐటి/ఐఐఎం ఫిజురీయింబర్స్‌మెంట్, 2007-14 పి.ఆర్.పి , పారదర్శకమైన పదోన్నతి పాలసీ, బదిలీలు, ఇతర సమస్యల పరిష్కారంలో యాజమాన్య జాప్యంపై తీవ్ర అసంతృప్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 23వ తేదీ లోపు సమస్యలు పరిష్కారం కాని యెడల 24వ తేదీ నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించడం, రిలే నిరాహార దీక్షలు చేయడం, రూల్స్ ప్రకారం పని చేయడం వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టి అసంతృప్తి వ్యక్తం చేయాలని నిర్ణయించారు. ఆర్జీ-1 లో జిఎం దొనకొండ లలిత్ కుమార్, ఆర్జీ-2 లో బండి వెంకటయ్య కు, ఆర్జీ-3 లో కొలిపాక నాగేశ్వరరావు కు, శ్రీరాంపూర్ లో మునిగంటి శ్రీనివాస్ కు, మందమర్రి లో దేవేందర్ కు, మణుగూరు లో దుర్గం రామచందర్ కు, భూపాలపల్లిలో ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కి అధికారుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ డివిజన్ నుంచి ప్రెసిడెంట్ ఎస్ఆర్పి కే.వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ ఎఫెక్ట్స్ ఏవి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎల్.మహేష్, జాయింట్ సెక్రటరీ భీమన్న, ఏజెంట్లు రాజేందర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్జీ-1లో ఏరియా సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, నరసింహులు ప్రెసిడెంట్ బి.మల్లేష్, సెక్రటరీ కె.మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ డా. విష్ణు, జాయింట్ సెక్రటరీ దామోదర్, జి. రాములు, రామకృష్ణ, ఆర్జీ-2 డివిజన్ లో అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఏం.రాముడు, సెక్రటరీ టి.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పాల నరేష్, జనార్దన్, రామకృష్ణ, నితిన్, భాస్కర్ రెడ్డి, దీటి చంద్రమౌళి, భూపాలపల్లి సెక్రటరీ కె.రమేష్, ఆర్జీ-3 డివిజన్ లో అధ్యక్షుడు చిట్టా వెంకటరమణ, గ్రంధి శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.





## 18 న ఆర్టిజన్స్ హైదరాబాద్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ సమస్య సాధన కొరకు ఈనెల 18న జరుగనున్న చలో హైదరాబాద్ బహిరంగ సభకు పెద్దపల్లి జిల్లాలోని ఆర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టివిఎసి జెఎసి పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలు బట్టి కన్వర్షన్ చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం, యాజమాన్యం పట్టించుకోకపోవడం వల్ల ఆర్టిజన్ కార్మికులు కుటుంబసభ్యులతో కలిసి బహిరంగ సభనిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్ కార్మికులు కుటుంబాలతో తరలిరావాలని కోరారు.

## మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆపరేషన్ కగారు ను వెంటనే నిలిపివేయాలని మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని ఈ నెల 17వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగు మహా ధర్నాను ప్రజలు, కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కనకలక్ష్మి, యం. లక్ష్మి, ఎం.రాజేశ్వరి, స్వప్న, రాజ్యలక్ష్మి, సరోజన, భాగ్య, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## అధిక సామర్థ్యం తో పనిచేసే యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అధిక సామర్థ్యం తో పని చేసే యంత్రాలను సద్వినియోగం చేసు కోవాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. 8 ఇంక్లైన్ కాలనీ ఆర్జీ-2 ఓసీపీ-3 ప్రాజెక్టులో రూ.4.41 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 75 టన్నుల సామర్థ్యం గల హైడ్రాలిక్ క్రేన్‌ను షావేల్ సెక్షన్ నందు ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపి-3 ప్రాజెక్ట్ లో మెరుగైన ఉత్పత్తి సాధించడానికి అడిగిందే తడవుగా భారీ యంత్రాలను సమకూర్చుకున్న చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కి, డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధిక సామర్థ్యం తో పని చేసే యంత్రాలు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండడం చాలా ముఖ్యమని, ఈ క్రేన్ ద్వారా నిర్వహణ పనులు మరింత వేగంగా, సురక్షితంగా పూర్తి చేయవచ్చని అన్నారు. ఈ క్రేన్ ను నిష్ణాతులైన ఆపరేటర్ ద్వారా రక్షణతో పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు & ఎస్ఓటు జిఎం ఏం.రాముడు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, గని మేనేజర్ భరత్ కుమార్, సేఫ్టీ అధికారి పాపయ్య, కాలరీ ఇంజనీర్ వెంకట్ రావ్, షావల్ ఇంచార్జ్ జనార్ధన్, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ జనార్ధన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సంక్షేమాధికారి అజీజ్, ప్రాజెక్టు సెక్రటరీ మహేందర్, రాజా సాగర్, ఇతర ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల తెలంగాణ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయ ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య తెలిపారు. మోడల్ స్కూల్లో పిజిటి మ్యాథమెటిక్స్, పిజిటి తెలుగు, పి జి టి ఇంగ్లీష్ లలో ఒక్కొక్క పోస్టు చొప్పున ఖాళీ ఉన్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు బీఈడీ తప్పనిసరి, గవర్నమెంట్ నిబంధనల ప్రకారం అవర్ బేసిస్ పై, అర్హత కలిగిన వారు ఈనెల 19 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డెమో క్లాసులు, ఇంటర్వ్యూలు ఈనెల 21న మల్యాల మోడల్ స్కూల్ లో జరుగుతాయ న్నారు. అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా అర్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు మరియు పాస్పోర్ట్ సైజు ఫోటోతో పైన పేర్కొన్న తేదీలో స్వయంగా హాజరు కావాలని ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య కోరారు.

## 4 తరగతి లో అడ్మిషన్ లకు ఎంపిక పోటీలు

**సూర్య ఎలిగేడు**

తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు. హకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్ 2025 -2026 విద్యా సంవత్సరానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు .4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని విద్యార్థుల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యా శాఖ అధికారి అనసూరి నరేంద్ర చారి ఒక ప్రకటన లో తెలిపారు. మూడంచల విధానం ,మండల స్థాయి ,జిల్లా స్థాయి ,రాష్ట్రస్థాయి లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని,ఎలిగేడు మండల స్థాయిలో ఈ నెల 18న బుధవారం ఉదయం 10 గంటల నుండి ఎలిగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్స్,స్టాండింగ్ బ్రాడ్ జంప్,3.800మీటర్ల రన్, 4. 6ఐ10 మీటర్ల సెటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ ఎత్తు,బరువు,పరిగణ లోకి తీసుకుంటామన్నారు. పాల్గొనేవారు వయస్సు ధ్రువీకరణ పత్రము ,ఆధార్ కార్డ్ ,మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ ,4వ తరగతి స్టడీ సర్టిఫికెట్ మీ వెంట తీసుకురగా,ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయవలెను. tgss.telangana.gov.in (తేదీ 1/9/ 2016 నుండి 31 /8 /2017) మధ్య జన్మించిన వారై ఉండాలి .ఎలిగేడు మండల విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని నరేంద్ర చారి తెలిపారు.

## ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటించేలా చర్యలు పాటించాలి

**-ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం సుంకరి మధుసూదన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటించేలా చర్యలు పాటించాలని ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం సుంకరి మధు సూదన్ పిలుపుని చ్చారు. ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గనిని ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం సుంకరి మధు సూదన్ సందర్శించారు. వారు ముందుగా సర్వే ప్లాన్ ద్వారా గనిలో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్, ఎల్ హెచ్ డి పని స్థలాలను, పని పరిస్థితులను, గని యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత ల గురించి సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు అధికారులతో కలిసి గనిలోనికి దిగి కంటిన్యూస్ మైనర్, ఎల్ హెచ్ డి పని స్థలాలను తనిఖీ చేశారు. ఉద్యోగులు పనిచేసేటప్పుడు ఎస్ఓపి, ఎస్ఎంపి రక్షణ సూత్రాలు పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ ఏ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవి కిరణ్, సేఫ్టీ అధికారి రామ్ కుమార్, సర్వే అధికారి రహమత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ని సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల నూతన ఎస్ ఐ నియామకమైన తనుగుల సత్య నారాయణ ను నా నేస్తం చారి టేబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సత్యనారాయణ,సుధాకర్ రావు మల్లారెడ్డి, ఢిల్లేశ్వర్ రెడ్డి, సత్యం,విరస్వామి,లక్ష్మన్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల విధులు నిర్వహించిన విద్యార్థులు

**- రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలి**

**- రామగుండం ట్రాఫిక్ సిఐ బోనాల రాజేశ్వరరావు**

**సూర్య-గోదావరిఖని**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఇక్కడి ట్రాఫిక్ సిఐ బోనాల రాజేశ్వరరావు విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు వారిలో సామాజిక బాధ్యతను పెంపొందించ డానికి పలు వినూత్న కార్యక్రమాలకు శ్రీకరం చుట్టారు. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద స్కూల్ పిల్లలు కు ట్రాఫిక్ పోలీసుల విధులు ఏ విధంగా ఉంటాయి అనే విషయాలను స్వయంగా దగ్గరుండి ఆయన వివరించడమే కాకుండా ట్రాఫిక్ పోలీసుల విధులను వారితో చేపించారు. ఈ సందర్భంగా సిఐ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. తాము చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియమాల గురించి విద్యార్థులు తెలుసుకోవడమే కాకుండా, ట్రాఫిక్ సమస్యలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారని, తద్వారా భవిష్యత్తులో రహదారి ప్రమాదాలను నివారించడం సులభతరం అవుతుందని చెప్పుకొచ్చారు. అదేవిధంగా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై వారు వారి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో చర్చించి ప్రమాదాల నివారణలో భాగస్వాములు అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని సిఐ కోరారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన వాహనదారులకు విద్యార్థులు గులాబీ పూలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ ఎస్ఐలు జి.హరి శేఖర్, ఎన్.రామరాజు, యేసయ్య బి.శ్రీనివాస రావు, హెడ్ కానిస్టేబుల్ కనుకుంట్ల శ్రీనివాస్, కానిస్టేబుళ్లు కె.వెంకటస్వామి, కె.రవి, రవీందర్, నరేష్ రావు తదితరులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు నేస్తం అనుసంధాన కార్యక్రమము

**- రైతుల సమక్షంలో**

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవం చేశారు. బోయినిపల్లి మండలంలో ఇదివరకు కోదురుపాక లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ఉండేది, నూతనంగా బోయినిపల్లి, విల సాగర్ రైతువేదికలలో కూడా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌లను ఏర్పాటు చేయడం జరిగింది.రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం అనుసంధాన కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్,సెస్ డైరెక్టర్ కొట్టే పల్లి సుధాకర్, ప్యాక్స్ నర్సింగా పూర్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, జిల్లా వ్యవసాయ కార్యాలయ అధికారి కవిత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి, మండల ఏ ఎస్ ఓ పరమేష్, ఏఈఓలు శ్రీదేవి, రవళి, రజిత, లక్ష్మణ్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానం కొరకు 5 ఎకరాల స్థలం మంజూరు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇటీవల జువ్వాడి రత్నాకర్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుకు క్రీడాకారులు క్రీడా మైదానం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు క్రీడా మైదానం మంజూరుకి కృషి చేస్తానని తెలిపారు. అందులో భాగంగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద క్రీడా మైదానం కొరకు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుతోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా మంజూరైన రైతు వేదికలలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని పైడిమడుగు, మోహన్రావుపేట గ్రామాలలో నూతనంగా మంజూరైనన రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్‌లు మంజూరు కావడం ఆనందదాయకమని, మధ్యాహ్నం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వానాకాలం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం జరిగింది.ఇట్టి కార్యక్రమం ఐలపూర్,మోహంరావుపేట, పైడిమడుగు రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు కార్యక్రమాన్ని రైతులు అధికారులు వీక్షించారు.ఐలపూర్ రైతు వేదికలో నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో కృపాకర్, మోహంరావుపేట రైతు వేదికలో నోడల్ ఆఫీసర్ ఎంపీడీఓ రామకృష్ణ, పైడిమడుగు రైతు వేదిక నోడల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి నాగమణి, పిఏసిఎస్ చైర్మన్ జగన్మోహన్రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాపు రెడ్డి, ఎన్ బి ఓ ఎస్.రాఘవేంద్ర,నరేష్, శ్రీహరి, ఫామీన, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# రాజుపేట పాఠశాల ముందు విద్యార్థులు తల్లిదండ్రుల ఆందోళన

**- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి**


**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం రాజుపేట ప్రాథమిక పాఠశాల ముందు సోమవారం ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల పిల్లల చదువు దెబ్బతింటుందని వారు ఆరోపించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, పాఠశాలలో 40 మంది విద్యార్థులు ఉంటే ఒకే ఉపాధ్యాయుడు ఉన్నాడని, నాలుగు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 2008 డీఎస్సీ పోస్టులో ఒక ఉపాధ్యాయుడిని పంపారని వెంటనే ఆ ఉపాధ్యాయుడిని కూడా ఇక్కడి నుండి బదిలీ చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాలని ప్రభుత్వం చెప్తుంటే అధికారుల నిర్లక్ష్యంతో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు సరైన విద్య అందకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. ఈ విషయం పై ఎంఈవో డీఈవో జిల్లా కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని విద్య కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా తెలంగాణ రాష్ట్ర, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఇంచార్జ్ ఎంపీడీవో నరేష్ కుమార్ ఇంచార్జ్ తహశీల్దార్ ఎర్ర అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక -జితేందర్ రెడ్డి,ఆధ్వర్యంలో 26 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గౌతమి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, డి రాజిరెడ్డి జగిత్యాల ప్రముఖ వైద్యులు డాక్టర్ డి గురువారెడ్డి, గెల్లు శ్రీనివాస్ గాజుల విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధ్యావ మైపాల్ రెడ్డి, లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

# ఉచిత న్యాయసేవలు పొందండిలా


**సూర్య జగిత్యాల అర్బన్**



అరెస్ట్,ప్రీ అరెస్ట్,రిమాండ్ సమయంలో న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని,ఆ వివరాలను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్ తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ చట్టం 1987లో 12(జి) ప్రకారం క్రిమినల్ కేసులలో నిందితుల తరపున బెయిల్ దాఖలు, కోర్టుల్లో విచారణకు అర్హులైన వారికి న్యాయసేవాదికార సంస్థ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా ఉచితంగా న్యాయవాదులను నియమిస్తుంది.బీఎన్ఎస్ సెక్షన్ 38 ప్రకారం పోలీసుల అదుపులో ఉండి విచారణ చేసే క్రమంలో నిందితుడు న్యాయ సాయం, సలహా తీసుకునేందుకు వెసులుబాటు ఉంటుంది.న్యాయవాదిని నియమించుకునే హక్కు ఉంది.కోర్టులో విచారణ సమయంలో అర్హులైన వారికి 340 సెక్షన్ ప్రకారం ఉచిత న్యాయవాదిని నియమించేందుకు జడ్జిని అభ్యర్థించవచ్చు. ఉచిత న్యాయ సేవల కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని ప్రజల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ వివరించారు.

# పేద కుటుంబాలకు దుబాయ్ వారధి సంఘం ఆర్థిక చేయూత

**సూర్య రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో దుబాయ్ వారధి సంఘం సభ్యులు పలువురి పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించి తమ ఉదారతను చాటారు.గ్రామానికి చెందిన బద్దినేపల్లి గంగరాజం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు,అలాగే గ్రామానికి చెందిన చింతకుంట రాజేందర్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారి కుటుంబాలకు దుబాయ్ వారధి సంఘం సభ్యులు అండగా నిలిచారు. గంగరాజం కుటుంబానికి రూపాయలు 15500, రాజేందర్ కుటుంబానికి 11000 రూపాయలు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దశమంద వెంకటేశ్వర్లు,వాసరి రవి,మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరి నరేందర్,వారధి సంఘం సభ్యులు ఆకుల సత్యం,పల్లికొండ గోపి, పల్లికొండ రాజశేఖర్, జుంబర్తి వసంత్,సుద్దాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

**సూర్య కొత్తపల్లి**

కార్పొరేట్ పాఠశాలలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు పూర్తిస్థాయిలో ఫీజులు దోపిడీ చేస్తూ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని దీనిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఫీజుల నియంత్రణ కు ప్రత్యేక కమీషన్ చట్టం తీసుకురావాలని తెలిపారు.

# ప్రజారోగ్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి

## - లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



సూర్య -మానకొండూర్
పేదల ఆరోగ్యంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వపరంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ మందులు అందుబాటులో ఉంచుతోందన్నారు. అలాగే వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తుండగా, మరో వైపు వివిధ ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. నిరుపేదలకు ఆ సాయం వారికి ఎంతగానో మేలు చేస్తుందన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది ఓదెలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం గౌడ్, రామిడి తిరుపతి.ఎం.డి. ఇర్ఫాన్, సాయిరి దేవయ్య, బుర్ర శ్రీధర్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య, బుర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్‌తో ప్రజలకు పనికొచ్చేవి చేయండి


## - కొత్తపల్లి మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి

సూర్య - తిమ్మాపూర్
ఎమ్మెల్యే ఆన్ వీల్స్ పేరుతో పనిచేస్తున్న ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలనీ, అయితే అందులో ప్రజలకు పనికొచ్చేవి చేస్తే మరింత మంచిదంటూ కొత్తపల్లి మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి ఎమ్మెల్యేకు సూచించారు. సోమవారం ఆయన తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ లో చేస్తున్న పనుల్లో పూర్తి సమాచారం తెలుసుకొని పనిచేస్తే బాగుండేది అని జితేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గ్రామ అభివృద్ధి కోసం వంకరగా ఉన్న 18ఫీట్ల నక్ష తోవను, సక్కగా చేసి 30ఫీట్లుగా మార్చామని తెలిపారు. నక్షతోవకు కల్వర్టు అడ్డంగా ఉండేదనీ, దాన్ని కొంచెం పక్కకు జరిపి నేరుగా హైవేకి అనుసంధానం చేశామని చెప్పారు. ఇవేవీ తెలియని ఎమ్మెల్యే పీఏ మురళీధర్ రెడ్డి, గ్రామానికి చెందిన మరోవ్యక్తి రోడ్డుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పటి సర్వేయర్ సమక్షంలోనే రోడ్డును అభివృద్ధి చేశామనీ,అందులో ఎలాంటి అక్రమాలకు తావులేదని స్పష్టం చేశారు.ప్రజలు కష్టపడి పనిచేసి నాలుగు రాళ్ళు వెనకేసుకుంటే వాటిని కూడా హరిస్తున్న ఎమ్మెల్యే పీఏను ఆయన ఎందుకు దగ్గర పెట్టుకుంటున్నాడో అర్థం కావడం లేదని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీకు మీ పీఏ అరాచకాల కారణంగానే మంత్రి పదవి రాలేదనీ, ఇప్పటికైనా అతన్ని దూరం పెడితే మీకే మంచిదని హితవు పలికారు. గ్రామస్తుల ఆశీర్వాదంతో మూడుసార్లు సర్పంచిగా పనిచేసిన తాను ప్రజల శ్రేయస్సుకు పాటుపడడమే తప్ప ఎవరికీ అన్యాయం చేసిందే లేదన్నారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ పేరుతో ఓ తప్పుడు ఫిర్యాదు సృష్టించి, గ్రామాభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయవద్దని ఎమ్మెల్యే కవ్వంపల్లిని జితేందర్ రెడ్డి కోరారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలి

### - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

సూర్య కరీంనగర్



ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికి తల్లి దండ్రులు ముందుకు రావాలని ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలలో అర్హత సాధించిన ఉపాధ్యాయులు మంచి బోధన అందిస్తారన్న విషయం తల్లి దండ్రులు గ్రహించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో ఉపాధ్యాయులు తల్లి దండ్రులు గ్రామస్తులతో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకు ఇస్తున్న ప్రోత్సాహాలను తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్ని వసతులతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తుందని ప్రైవేట్ పాఠశాలలో చదివితేనే బాగా చదువుకుంటారన్న అపోహను వీడాలని నరేందర్ రెడ్డి సూచించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనందం,హెడ్ మాస్టర్ నారాయణ స్వామి, ఉపాధ్యాయురాలు సుధారాణి స్థానిక నాయకులు స్వామి గౌడ్,మడుపు మోహన్,శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్, తప్పు చేయనప్పుడు జైలుకు వెళ్తాననే భయమెందుకు

### - కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సురేష్ గండికోట

సూర్య కరీంనగర్



కేటీఆర్, తప్పు చేయనప్పుడు జైలుకు వెళ్తా ననే భయమెందుకు అని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సురేష్ గండికోట ప్రశ్నించారు.ఒక ప్రకటనలో తెలుపుతూ మంత్రిగా ఫార్ములా ఈ కార్ రేసులో నిబంధనలకు విరుద్ధంగా నిధులు విడుదల చేశారని నీపై ఆరోపణలు ఉన్నాయి. చేసిన తప్పులకు అడ్డంగా బుక్ అయి ఇప్పుడు, అడ్డదిడ్డంగా మాట్లాడితే ఎట్లా అని అన్నారు.ఆరోపణలు వచ్చినప్పుడు మూడు సార్లు, కాదు 30 సార్లు కాదు 300 సార్లు ఐనా విచారణకు వెళ్ళాల్సిందే.కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో పని చేస్తే... నువ్వు ఇప్పటికే ఎక్కడో ఉండే వాడివి అని అన్నారు.మీరు అధికారంలో ఉన్నప్పుడే ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కక్ష సాధింపు చేసింది మీరు.జైలులో పెట్టి రాక్షస ఆనందం పొందింది మీరు కాదా... నువ్వు జైలుకు వెళ్ళాలని కోరుకుంటే... ప్రజలు, మేము కూడా అదే కోరుకుంటాం.నువ్వు చేసిన తప్పులకే నువ్వు జైలుకు వెళ్ళే పరిస్థితి వస్తుంది.నువ్వు నీ కుటుంబం చేసిన తప్పులకే నిన్ను నీ కుటుంబాన్ని జనం తన్ని తరిమి వేశారు అని అన్నారు. మాటలు మాట్లాడే ముందు... జాగ్రత్త కేటీఆర్.నీ పద్ధతి మార్చుకోకపోతే ప్రజల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వస్తుంది అని హెచ్చరించారు.

## కొత్తపల్లి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

సూర్య కొత్తపల్లి



కొత్తపెల్లి మండలంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేత నిర్వహించిన కార్యక్రమాన్ని పర్చువల్‌గా రైతులు తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కోసం వివిధ సంక్షేమ కార్యక్రమాల తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

- 20 తులాల బంగారం స్వాధీనం
- చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్

సూర్య గంగాధర



గంగాధర మండలంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో నిందితులను పట్టుకొని అరెస్టు చేసినట్లు చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై వంశీ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంకటయపల్లి గ్రామంలో ఈ నెల 6న జరిగిన దొంగతన కేసులో కీలక పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. విచారణలో భాగంగా, ఈ నెల 13న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం 20 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు చేసిన అనంతరం వారిని జైలుకు తరలించమన్నారు. కేసులో భాగంగా మరొక నిందితుడు అయిన పిట్టల అరవింద్, తండ్రి అంజయ్య చందుర్తి మండలం రామారావుపల్లె వాసిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. నిందితుని వద్ద నుండి 3 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని జైలుకు తరలించామన్నారు.. ఈ ఆపరేషన్‌లో సీఐ చొప్పదండి ఏ.ప్రదీప్ కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై వంశీ కృష్ణ, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కేసుకు సంబంధించి మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. త్వరలోనే మిగిలిన నిందితులను కూడా పట్టుకుంటామని తెలిపారు.

## క్రీడా పాఠశాల ఎంపిక కోసం పోటీలు

సూర్య హుజురాబాద్



క్రీడా పాఠశా లలో ప్రవేశం కోసం పోటీ లు ఈనెల 18న హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజురాబాద్ ఎంఆర్సీలో ఎంపిక పోటీల సన్నద్ధత కోసం వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏదైనా పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతూ సెప్టెంబర్ 1, 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించిన విద్యార్థులు పోటీలలో పాల్గొనాలని అన్నారు. ఈ పోటీల కోసం గతంలో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు లాగిన్ అయినటువంటి రిజిస్ట్రేషన్ ఫామ్, నాలుగో తరగతి చదువుతున్న బోనఫైడ్ సర్టిఫికెట్, ఐదు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు తమ వెంట తీసుకుని రావాలని అన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ చిరుత శ్రీనివాస్‌ని కలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. ప్రవీణ్ కుమార్, చిరుత శ్రీనివాస్, కే. రేణుక, డి.సత్యానందం, టి.భాగ్యలక్ష్మి, ఎస్.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు వస్తువుల పంపిణీ

సూర్య కరీంనగర్




మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయిత దీక్షిత పుట్టినరోజు సందర్భంగా వారి యొక్క కుటుంబ సభ్యులు అయిత ప్రవంతి రాజు కూలీ పని చేసుకునే నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ, స్టీల్ బాక్సు పంపిణీ స్కూల్లో చదువుకునే పిల్లలకు అవసరాల నిమిత్తం బుక్స్ ప్యాడ్స్ వాటర్ బాటిల్స్ పలకలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# తడి పొడి చెత్తగా వేరు చేసి నగరపాలక సంస్థ వాహనాలకు అందించాలి

## - కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్**



నగరంలోని వ్యాపార సముదాయ, మద్యం దుకాణాల యజమానులు వెలువడే చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేసి నగరపాలక సంస్థ వాహానాలకు అందించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగర పారిశుద్యంలో బాగంగా సోమవారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ నగరంలో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ప్రణాళిక కార్యక్రమ నేపథ్యంలో నగరంలోని లక్ష్మీనగర్, ఆదర్శనగర్, మంచి ర్యాల్ చౌరస్తా తదితర ప్రాంతాలను పారిశుద్యం అధికారులతో కలిసి తనిఖీ చేసి పరిశీలించారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీలను కల్వర్టులను కూడ పరిశీలించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నగరంలో ఆదర్శనగర్ వద్ద మద్యం దుకాణా దారులు షాపు ఎదుట పరిసర ప్రాంతంతో పాటు డ్రైనేజీల్లో చెత్తను వేసినందుకు గాను రెండు షారులకు జరిమానా విధించాలని ఆదేశించారు. కమీషనర్ ఆదేశాల ప్రకారం సానిటేషన్ అధికారులు షాపుకి 10 వేల చొప్పన రెండు మద్యం దుకాణాలకు 20 వేల జరిమాన విధించారు. లక్ష్మీనగర్ లో ఓపెన్ స్థలంలో వర్షం నీరు నిలిచిన ప్రాంతాన్ని తనిఖీ చేశారు. ఖాళీ స్థలంలోని నీటిని కచ్చా నాలా ద్వారా తొలగించి... స్థల యజమానికి జరిమానా విధించాలని ఆదేశించారు. నగర పరిశుభ్రత పై సూచనలు చేస్తూ అధికారులు సిబ్బంది కి ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సమాట్లాడూ.... వర్ష కాలంలో నగర ప్రజలు విషజ్వరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మీ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాడంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. రోడ్లు, పరిసర ప్రాంతాల్లో చెత్త వేయడం పూర్తిగా నిషేధించడం జరగిందని... నిబంధనలు అతిక్రమించి చెత్తను పరిసరాలు, డ్రైనేజీల్లో వేస్తే జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఆ దిశగా పారిశుద్య అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నివాస గృహాల యజమానులు, వ్యాపార దుకాణా దారులు ఉత్పత్తి అయ్యే చెత్తను తడి పొడిగా వేరు చేసి... నగరపాలక సంస్థ కార్మికులకు అందించాలని కోరారు. వర్ష కాలంలో వచ్చే విషజ్వరాలు రాకుండ తగిన నివారణ, జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. నగర వ్యాప్తంగా డివిజన్ల వారిగా పారిశుద్యం అధికారులు సిబ్బంది చేసే పారిశుద్య పనుల్లో చాలా మార్పులు తేవాలని ఆదేశించారు. వర్ష కాలంను దృష్టిలో పెట్టుకొని డివిజన్ల వారిగా పని చేస్తున్న కార్మీకులు, సిబ్బంది పారిశుద్య పనులను మెరుగ్గా చేయాలన్నారు. పరిసరాలను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయడంతో పాటు డ్రైనేజీలను కూడ పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. చెత్త కలెక్షన్ పాయిట్లు, డంపర్ బిన్ పాయింట్ల వద్ద కూడ పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. వర్షాలతో నగరంలో ఎక్కడైన నీరు నిలిచి వుంటే వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని కోరారు. ఖాళీ స్థలాలను శుభ్రం చేయించడంతో పాటు అందులో వర్షం నీరు నిలువకుండ జాగ్రత్తలు చేపట్టాలి. నీరు నిలిచిన చోట దోమల నివారణ చర్యలో బాగంగా స్ప్రే, ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. నగరంలో ఎక్కడ వర్షం నీరు నిలవకుండ చర్యలు తీస్కోవాలని కోరారు. వంద రోజుల ప్రణాళికలో చేపట్టే కార్యక్రమాలను డివిజన్ల వారిగా చేపట్టి... నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వర్షకాలం దృష్ట్యా పారిశుద్య పరంగా తీస్కోవల్సిన చర్యలన్నిటీని... ప్రణాళిక ప్రకారం చేయాలని కోరారు. నగర ప్రజలు పరిశుభ్రతను పాటిస్తే... ఆనారోగ్య సమస్యలను నివారించవచ్చని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, సానిటేషన్ ఇన్ స్పెక్టర్లు నర్సోత్తమ్ రెడ్డి, శ్రీధర్, డిఆర్ఎఫ్ సిబ్బంది, జవానులు పాల్గొన్నారు.

# భక్తుల పాలిట కొంగు బంగారం....

## శుభప్రదుడు శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ...

### - ధార్మిక , ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి , శ్రీ రామ సాయి దేవాలయము...

### - ఈనెల 18న దేవాలయ వార్షికోత్సవ మహెూత్సవ వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలను 18 వ తేదీ బుధవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమం , అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆలయ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహెూత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత కలిగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి .సమస్త భక్తుల పాలిట కొంగు బంగారం మారి శుభప్రదుడు గా నిలిచారు. ప్రధానంగా శ్రీరామ భక్తుడైన ఆంజనేయ స్వామి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మనకు ఎక్కువ భయం వేసిన ఏదైనా జరిగిన వెంటనే శ్రీ ఆంజనేయం, ప్రసన్న ఆంజనేయం అంటూ హనుమంతుని తలుచుకుంటాం. అంజన్నను స్మరిస్తే సకల, భూత , ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. ముఖ్యంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామినీ కొలిచేవారికి శివ, విష్ణు ఇద్దరు దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుంది. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామినీ నిష్టతో ఆరాధిస్తే అన్ని వ్యాధులు, పీడలు , బాధలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. పంచముఖాలలో ఉండే స్వామివారి ముఖానికి ఒక్కో గుణం ఉంటుంది. అయితే హనుమంతుడు ప్రధాన ముఖంగా ఉంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్ట సిద్ధి కలుగుతుంది. నృసింహుహ ముఖం అభీష్ట సిద్ధి కలుగుతుంది. సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి ఉంటుంది. కుడివైపు చివరన ఉండే వరాహ ముఖం దాన ప్రవృత్తిని, ఎడమవైపు చివరన ఉండే హయగ్రీవముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీ పంచముఖ హనుమాన్ కి ఉన్న 10 చేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి.



నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చే విపత్తుల నుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. అందుకే శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శుభప్రదుడుగా ,భక్తుల పాలిట కొంగు బంగారం గా నిలిచారు. అలాగే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ పట్టాభి సీత రామచంద్రస్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ అధిపతి దేవతలు (సతీ సమేత నవగ్రహది దేవతలు) , శ్రీ శివాలయం, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి (శ్రీ సుబ్రహ్మ ణ్యస్వామి), శ్రీ సాయిబాబాలను దర్శించుకోవడానికి నిత్యం ఎంతోమంది భక్తులు తరలివస్తుండడంతో, ఇక్కడి ప్రాంతం ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరార్జిల్లుతుంది. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే వార్షికోత్సవ మహెూత్సవ వేడుకలు ప్రత్యేక పూజ, హెూమ, అభిషేక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని , తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.





# గంజాయి విక్రేతరుల అరెస్ట్

**సూర్య తిమ్మాపూర్**

గంజాయిని విక్రయించడానికి తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ తెలిపారు.సోమవారం పోలీసులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలు తెలియజేస్తూ 15.6.2025 న సాయంత్రం కొత్తపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేసిన సమయంలో ముగ్గురు వ్యక్తులు బైక్ మీద కరీంనగర్ వస్తుండగా బైక్ ని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద గల బ్యాగులో గంజాయి లభించినది. వారి వద్ద ఐదు కేజీలు గంజాయి స్వాదిన పరుచుకోవడం జరిగింది అని తెలిపారు. వేములవాడ మండలం నాగయ్య పల్లి గ్రామంకు చెందిన గొంటి నగేష్ ఏ బన్నీ, కోనరావుపేట మండలం మట్టిమల్ల గ్రామంకు చెందిన చెప్యాల సాత్విక్ ఏ సన్నీ,వేములవాడ అర్బన్ కాలనీకి చెందిన కుత్తడి భరత్ ఏ చింటూ అనే ముగ్గురు నిందితులు గంజాయి తాగడుకి అలవాటు పడినారు. అయితే గంజాయిని అమ్మి డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో వీరు ముగ్గురు 4 రోజుల క్రితం టు వీలర్ మీద ఒడిస్సా కి వెళ్లి అక్కడ గంజాయి కొనుక్కొని తిరిగి వస్తున్న క్రమంలో కొత్తపల్లి ఎక్స్ రోడ్ వద్ద పట్టుకోవడం జరిగింది. వీరి వద్ద నుంచి ఐదు కేజీల గంజాయ, బైక్, ఒక మొబైల్ స్వాధీనం పరుచుకుని అరెస్టు చేసి రిమాండ్ చెయ్యడం జరిగింది అని తెలిపారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ

### - మొత్తం 100 మందికిపైగా నష్టపరిహారం చెక్కులు అందజేత

### - కూల్చివేతలను పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు సోమవారం చెక్కులు పంపిణీ చేశారు.

వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా వేములవాడలోని 100కి పైగా మందికి చెక్కులు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. వేములవాడ లోని ఇంకా చాలా మంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు ఆర్డీవో చెప్పారు.

### - కూల్చివేత పనుల పరిశీలన

వేములవాడలోని తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం దాకా చేపడుతున్న కూల్చివేత పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పరిశీలించారు.కార్యక్రమంలో వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాధా బాయి, మున్సిపల్, ఆర్ అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డివైఎస్ఓను కలిసిన జూడో సంఘం ప్రతినిధులు

**సూర్య కరీంనగర్**



జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గౌడ్ ను సోమవారం జిల్లా జూడో సంఘం ప్రతినిధులు కలిసి శాలువా, బోకేలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డీవైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో జూడో క్రీడా అభివృద్ధి కై కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం త్వరలో జరగబోయే జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ పోటీలపై వారు చర్చించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూడో సంఘం ప్రతినిధులు దామోదర్, మన్నాన్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# కరీంనగర్ సి.టి.సి.లో సెక్టార్, ఇన్వెస్టిగేటింగ్ అధికారులకు ఒక రోజు శిక్షణ

### - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని వివిధ పోలీసు స్టేషన్ల యందు సెక్టార్, ఇన్వెస్టిగేటింగ్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న 35 మంది హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సై లకు గాను ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిగా విచ్చేసారు. ఈ శిక్షణలో భాగంగా ఫిర్యాదు అందుకోవడం నుండి ఎఫ్. ఐ. ఆర్. నమోదు , ఇన్వెస్టిగేటింగ్ విధానం , సాక్ష్యుల స్టేట్మెంట్ రికార్డు చేయడం , క్రైమ్ సీన్ ను సందర్శించుట , సాక్ష్యాధారాలు సేకరించుట , నేర ఒప్పుదల రికార్డు చేయుట, నిందితులను అరెస్ట్ చేయుట , ఈ సాక్ష్య నందు నమోదు చేయడం, సాక్ష్యులను రి - రికార్డు చేయడం వంటి పలు అంశాలపై పూర్తిగా అవగాహనా కల్పించేలా శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ శిక్షణ ద్వారా అధికారులకు గల సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకమిషనరేట్ ట్రైనింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ , ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ , శ్రీనివాస్, సరిలాల్ , బిల్లా కోటేశ్వర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన 5 తహసిల్దార్ భవన నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని, ఆ దిశగా పనులు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### - బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్

**సూర్య కరీంనగర్**



విద్యా, ఉపాధి, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బిల్లు ఇప్పుడు స్థానిక సంస్థలలో అమలు పరిచిన తరువాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బిసి కుల సంఘాలు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ఆగమేఘాల మీద కుల గణనచేసి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టితే అన్ని రాజకీయ పార్టీలు బిల్లుకు ఆమోదం తెలిపినాయి కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం బిల్లును గవర్నర్ కు పంపి ముఖ్యమంత్రి చేతులు దులుపుకున్నారని వారు అన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లులకు గవర్నర్ ఆమోదం కోసం కాంగ్రెస్ పార్టీ కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు మూడు నేలలు గడిచిన ఆ ఊసిత్తని పరిస్థితి కనబడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల బిల్లులను ఆటకెక్కించే ఉద్దేశమే తప్ప మరేమీ లేదని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.



# 30 వ డివిజన్ రోడ్లు బాగు చేయాలని ప్రజావాణిలో వినతి

### - డి. సాగర్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ మారుతి నగర్ లోని రోడ్ల పరిస్థితిని వివరిస్తూ ప్రజావాణిలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతి పత్రం అందజేయడం జరిగిందని మారుతినగర్ నివాసులు హోమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మా కాలనీలోని రోడ్లు అద్వానంగా మరి అనేక ఇబ్బందులకు గురవుతున్నాము. ఇక వర్షాకాలం వచ్చిందంటే మా కాలనీ ప్రజలు నడవడానికి కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. ఇది ఇలా ఉంటే 30 రోజుల క్రితం కొత్త నల్ల పైపులైన్ల కోసమని తవ్వి నల్ల కనెక్షన్స్ ఇచ్చి సరిగ్గా పూడ్చకపోవడం వల్ల మా సమస్యలు రెట్టింపు అయ్యాయి. మా రోడ్ల పరిస్థితిని గమనించి , కొత్త రోడ్ మంజూరు చేయాల్సిందిగా , అది సాధ్యం కాదనుకుంటే రోడ్లకు మరమ్మత్తులు చేసి, సమస్య పరిష్కరించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ గారికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ధనపురి సాగర్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించిన కాకతీయ విద్యార్థులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం ప్రకటించిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో ఎంపిసి ప్రథమ సంవత్సరంలో 470 మార్కులు గాను 468 కే. నీతు, 467 మార్కులతో పి. సహస్ర, వి. సంజన, 466 మార్కులతో ఆశ, చరుతారది, తనుశ్రీ, పి. యశశ్రీ లు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో 440 మార్కుల గాను 438 ఎస్. నాగ విశిష్ట, 437 మార్కులతో ఏ. వైష్ణవి 436 మార్కులు, ఆర్. స్లేష, 435 మార్కులు హజర సదాఫ్ సాధించారు. సిస్ విభాగంలో 500 మార్కుల గాను 494 మార్కులతో వేణు, గోమతి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, డైరెక్టర్లు సిహెచ్ రాజేశ్వర్ రెడ్డి, కే. తిరుపతి రెడ్డి, కె. ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, అధ్యాపక బృందం అందించారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థిని ఎంపిక

**సూర్య కరీంనగర్**



స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి. స్రిమిత రెడ్డి ఇటీవల అండర్ 17 బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా లో నిర్వహించిన 6 వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించి, 6 వ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు బాలాజీ తెలిపారు. ఇటీవల తెలంగాణా రాష్ట్ర బాక్సింగ్ అసోషి యేషన్ క్రీడా సమాఖ్య వారి ఆద్వర్యంలో నిజామాబాద్ లో నిర్వహించిన పోటీలలో నిర్వహించిన 6 వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో 75 %-% 80 కేజీల విభాగంలో పారమిత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. స్రిమిత రెడ్డి బంగారు పథకం సాధించి, జూన్ 18 నుండి 25 వరకు హరియాణా రాష్ట్రం లోని రోహ తక్ లో జాతీయ స్థాయి బాక్సింగ్ పెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించబోయే 6 వ జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటున్నది. ఈ సందర్భంగా జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే పి. స్రిమిత రెడ్డిని, బాక్సింగ్ కోచ్ ఎ. రామక్రిష్ణ ను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, టి.యస్వి.రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత సమన్వయకర్త శ్రీనాథ్ హర్షం వ్యక్తం చేశారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు

### - సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత

**సూర్య, హుజురాబాద్**

రైతులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకుని అధిక దిగుబడులు సాధించాలని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత అన్నారు. వ్యవసాయ శాఖ అమలు పరుస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మూడవ విడతగా సిర్సపల్లి గ్రామంలో గల రైతు వేదికలో రైతులతో నేరుగా శాస్త్రవేత్తలు, అధికారులు మాట్లాడే వీలుగా వీడియో కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఇలా ఏర్పాటు చేసిన రైతు వేదికల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా రైతులతో మాట్లాడి సందేశాన్ని అందించారు. అనంతరం వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులు, శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సందేహాలను నివృత్తి చేసుకునేలా రైతు నేస్తం కార్యక్రమం ఉపయోపడుతుందని, ఈ అవకాశాన్ని సిర్సపల్లి క్లస్టర్ రైతులు వినియోగించుకోవాలని, ప్రతి రైతు మంగళవారం ఒక గంట సమయాన్ని రైతు వేదికలో వెచ్చించి సాంకేతిక పరంగా ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం హుజురాబాద్ చైర్మన్ కొండల్ రెడ్డి, పంచాయతి కార్యదర్శులు సంపత్, మంజుల, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రవి, రైతులు పాల్గొన్నారు.



# పంట మార్పిడి ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలి.

## - రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి

**సూర్య,రాయికల్33**

రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి అల్లిపూర్ గ్రామంలో రైతు వేదిక నుంచి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ పంట మార్పిడి విధానం ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికల్లో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,బి రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించ లేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు.ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు.నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర



చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు.గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు.గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడీదారులకు ధరణి చట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్లు, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసుధన్, డి ఆర్. డి. ఓ .నరేష్,తహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ దారులపై పనిష్మెంట్

- ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్.

- ఎనిమిది వేల రూపాయలతో పాటు స్వచ్ఛభారత్ చేయించిన మెజిస్ట్రేట్.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఇసుక అక్రమ రవాణా చేసిన ఐదుగురు వ్యక్తులపై కరీంనగర్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఒక్కొక్కరికి 8 వేల రూపాయలతో పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద సోమవారం చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమము చేయించారు. (1)బల్ల మధు, (2)బురికి (3)ప్రభాకర్, (4)పల్లం నరసయ్య, (5)పైసా అజయ్, (6)అంబీగల్ల వీరమ్మ లకు పనిష్మెంట్ కింద ఒక్కొక్కరు రెండు మొక్కలు చొప్పున చిగురు మామిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక చిగురు మామిడి ఎస్సై సుధగోని శ్రీనివాస్ మాట్లాడుతూ ఇకముందు ఎవరైనా ఎంతటి వారైనా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామని చిగురు మామిడి ఎస్సై సుధగోని శ్రీనివాస్ తెలిపారు.

## విద్య హక్కు చట్టం అమలు చేయాలి

**సూర్య కొత్తపల్లి**



విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బి. ఆర్. ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టేకోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నారని వారిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని , విద్యా హక్కు చట్టం ప్రకారం 25% ఉచిత సీట్లు కేటాయించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి .ఆర్. ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతు ను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


**సూర్య, చొప్పదండి**



చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదారాబాద్ కేంద్రంగా రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతాంగానికి వానకాలం సీజన్ సంబంధించి రైతు భరోసా నిధులను వారి ఖాతాల్లో జమచేసే కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మరొక్కమారు నిరూపణ అయిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతును రాజు చేసే ప్రయత్నంలో భాగంగా అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,తహసీల్దార్ నవీన్ కుమార్,వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ లు మంజూరు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని బొమ్మెన, భూషణ రావు పేట రైతు వేదిక లకు వీడియో కాన్ఫరెన్స్ లు మంజూరు అయినట్లు సోమవారం మండల వ్యవసాయాధికారి యోగిత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వానకాలం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమను ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ పూండ్ర నారయణ రెడ్డి , నోడల్ అధికారి మదన్ మోహన్, ఎం పి వో రాజ శేఖర్, ఎ ఇ ఓ లు శేఖర్,మౌనిక, సంధ్య, సుష్మ శ్రీ, నవిత ,రెట్మతులు తదితరులు ఉన్నారు.





## కరీంనగర్ పి. టి. సి. లో పోలీస్ కానిస్టేబుళ్ల 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రారంభం

**సూర్య కరీంనగర్**

గతంలో వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్లో ఎంపికై వివిధ కారణాలచే శిక్షణకు వెళ్లలేని 91 మందికి గాను 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ స్థానిక కరీంనగర్‌లోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో సోమవారం నాడు ఘనంగా ప్రారంభమైంది.ఈ శిక్షణకు ఎంపికైన వారిలో వివిధ విభాగాలకు చెందిన వారు ఉన్నారు: సివిల్ - 25, ఏఆర్ - 11, టీజీఎస్పీ - 52, ఎస్పీఎఫ్ - 01, ఐటీ అండ్ సీ - 02 ఉన్నారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ కమీషనర్‌కు పీటీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమీషనర్, పీటీసీ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఎస్సీటీ పీసీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, దేశంలోనే తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారని గుర్తుచేశారు. పోలీస్ శాఖలో ఎంపికవడం అదృష్టమన్నారు. పోలీసు అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసేందుకు లభించిన మంచి అవకాశమని అన్నారు. 9 నెలల పాటు అందించే ఈ శిక్షణను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఆయన సూచించారు. శిక్షణలో నేర్చుకునే అంశాలే రేపు సర్వీసులో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిక్షణలో రెండు సెమిస్టర్లుగా చట్టాలపై అవగాహనతో పాటు ఆయుధాలపై పట్టు సాధించేలా శిక్షణ అందిస్తారని వివరించారు. ముఖ్యంగా పోలీసులు వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకునే చర్యలపై కూడా శిక్షణ అందిస్తారని, వాటిని సమర్థవంతంగా అందిపుచ్చుకోవాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ బి. మోహన్ (డీఎస్పీ), డీఎస్పీలు మల్లికార్జున్, మహేష్ బాబు, శ్రీనివాస్, విజయపాల్ రెడ్డి, గంగాధర్, శివరామయ్య తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బండి మల్లేశం గౌడ్ జన్మదిన వేడుకలు

**సూర్య-మానకొండూర్ :**



మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ 7వ డివిజన్ అధ్యక్షులు బండి మల్లేశం గౌడ్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై బండి మల్లేశంకు శాలువాతో సన్మానించి కేక్ కోసించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ నాయకుడు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు అందే విధంగా అందుబాటులో ఉంటున్న నాయకుడు బండి మల్లేశం గౌడ్ అన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న రోజుల్లో అతడిని అత్యున్నత పదవులు వరించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,మడుపు ప్రేమ్ కుమార్, గుడాల మహేందర్, ఎండి ఇర్ఫాన్, బుర్ర శ్రీధర్, ముక్కెర సతీష్, కనకం అశోక్, కనకం కుమార్, రమణ, ఏగోలపు శ్రీనివాస్ గౌడ్, రామగిరి సంతోష్, బందెల మహేందర్ తదితరులు ఉన్నారు.

## అన్నదాతకు అండగా రైతు భరోసా

**సూర్య మంథని రూరల్**



అన్నదాతకు అండగా నిలిచే రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం నుండి సోమవారం 10031 రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అను సంధానం చేసి దృశ్య శ్రవణం మాధ్యమం ద్వారా ప్రారంభించారు.మంథని మండలంలోని సూరయ్య పల్లి,ఎక్లాస్పూర్, గుంజపడుగు గ్రామాలలోని రైతులు అధిక సంఖ్యలో ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని ఆనందం వ్యక్తం చేసినట్లు మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు అంజని మిశ్రాతెలిపారు.రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించి పలువురు రైతులతో మాట్లాడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మంథని రెవిన్యూ డివిజనల్ అధికారి కే.సురేష్, మంథని పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎస్ ఏ సి (టి జి ఇ ఆర్ సి) సభ్యులు శశిభూషణ్ కాచే,మాజీ జెడ్పిటిసి సభ్యులు మూల సరోజన,మాజీ మార్కెట్ చైర్మన్ అజీమ్ ఖాన్,మంథని వ్యవసాయం విస్తీర్ణ అధికారులు ప్రత్యూష,సాగర్,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణ ప్రాజెక్టుల్లో మరింత వేగం పెరగాలి

**-సోలార్, పవన, జియో థర్మల్ విద్యుత్తు, బొగ్గు నుంచి కెమికల్స్ పై ప్రత్యేక సమీక్ష -పనులు మందకొడిగా సాగితే ఉపేక్షించేది లేదు**

**-28 రకాల విస్తరణ ప్రతిపాదనలపై సుదీర్ఘంగా సమీక్షించిన చైర్మన్ -అన్ని విభాగాల అధిపతులకు సీఎండీ నేనావత్ బలరాం నాయక్ హెచ్చరిక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను, పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని, మందకొడిగా పనులు కొనసాగితే ఉపేక్షించేది లేదని సీఎండీ నేనావత్ బలరాం నాయక్ వివిధ విభాగాల అధికారులను హెచ్చరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సోమవారం నిర్వహించిన వీడియో సమావేశంలో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన సోలార్ విద్యుత్, పవన విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్, జియో థర్మల్ విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, కీలక ఖనిజాల ఉత్పత్తి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ, సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్, భూగర్భ గనుల్లో కోల్ గ్యాసిఫికేషన్ తదితర 28 రకాల ప్రాజెక్టులు, పనులపై ఆయన సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాజెక్టులపై ఇప్పటికే ప్రాథమిక అవగాహనకు రావడం, కొన్ని పనుల పట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని,



మరికొన్ని పనులపై ఏజెన్సీల ద్వారా అధ్యయనం జరుగుతుందని, సింగరేణి సంస్థకు ఈ వ్యాపార విస్తరణ చర్యలు ఎంతో అవసరం కనుక ఈ పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. వివిధ విభాగాల వారు తమకు కేటాయించిన పనులపై వివరించగా ఆయన పనులలో జరుగుతున్న జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. మరో 10 రోజుల కల్లా ప్రతి పనిలో ప్రగతి కనిపించాలన్నారు. ఇకపై ప్రతి వారం బొగ్గు ఉత్పత్తిపైనే కాకుండా ప్రత్యేకంగా వ్యాపార విస్తరణ ప్రాజెక్టులపై సమీక్ష ఉంటుందని స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కూడా సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల పట్ల సానుకూల ధోరణితో ఉన్నాయని, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార విస్తరణ చర్యలు త్వరగా అమల్లోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఇంకా కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు కార్యాలయాలు, క్వార్టర్ల పైన చేపట్టాల్సిన రూఫ్ టాప్ సోలార్ పవర్ గురించి, కోల్ వాషరీల ఏర్పాటు, హైడ్రాలిక్ కన్వేయర్ల ఏర్పాటు వంటి విషయాలపై లోతుగా చర్చించారు. సమావేశంలో డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రు, కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.డి.ఎం సుభాని, జీఎం (సిపిపి) ఐత మనోహర్, జీఎం (మార్కెటింగ్) ఎన్. వి.రాజశేఖర్ రావు, సింగరేణి థర్మల్ పవర్, సోలార్ పవర్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, సింగరేణి సివిల్, బిజినెస్ డెవలప్మెంట్, తదితర 20 శాఖల జనరల్ మేనేజర్లు కూడా పాల్గొన్నారు.

# సాధ్యమైనంత వరకు భూ సమస్యలు పరిష్కరిస్తాం

## - రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ పీ.సుమన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సాధ్యమైనంత వరకు భూ సమస్యలు పరిష్కరిస్తామని రామగిరి తహసీల్దార్ పీ.సుమన్ అన్నారు. సోమవారం రామగిరి మండలం నవాబ్ పేట గ్రామపంచాయతీ ఆవరణలో వెలగల పహాడ్ రెవెన్యూ గ్రామానికి సంబంధి ంచిన భూ సమస్యల పరిష్కారానికి ఆయన ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని రామగిరి మండల తహసీల్దార్ పి. సుమన్ అన్నారు. భూ సమస్యలను రైతులు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రెవెన్యూ సదస్సు లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. భూ సమస్యలు ఉంటే భూభారతి ద్వారా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా



ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా మండలంలోని. అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తారని అన్నారు. రైతులు, ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు.. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికా ర్డులలో పేరు, తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ-స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు, సర్వేనెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూముల ని నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ ఆర్ చట్టం ప్రకారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వెలగల పహాడ్ నుంచి 18 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంపట్ల మానస, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కే.మహేష్, గడ్డం రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువసార్లు రక్తదానం చేసిన పలువురిని అభినందించిన కలెక్టర్..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అత్యధిక సార్లు రక్తదానం చేసి ఎందరికో పునర్జన్మలను ప్రసాదించిన పలువురిని సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్కువసార్లు రక్తదానం చేసిన రక్తదాతలను కలెక్టర్ అభినందించి జ్ఞాపకాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అత్యవసర చికిత్స నిమిత్తం అర్హత గల ప్రతీ ఒక్కరు రక్త దానం చేయాలని అన్నారు. సమయానికి రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరు విధిగా మూడు నెలలకొకసారి రక్త దానం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రపంచంలో ప్రాణాలకు మించిన విలువైన



వస్తువు మరొకటి లేదని, అలాంటి ప్రాణాలను కాపాడి పునర్జన్మను ప్రసాదించే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అంది పుచ్చుకోవాలని అభిప్రాయ పడ్డారు. జ్ఞాపికలు అందుకున్న వారిలో సముద్రాల రాజ్ కుమార్, బెజ్జంకి నరేష్, నాగుల మల్లేషం, కొడపత్రి శివ, పెర్క శ్రీధర్ రావు, తాడిశెట్టి శ్రీకాంత్, ఈదునూరి శంకర్ , శ్రావన్ గౌడ్, వెన్నం రవీందర్, కొండేటి రాజయ్య, కొయ్యడ శ్రీనివాస్, కడమంచి శివ, సాయి కిశోర్ గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ ఎంసి మెంబర్ ఎరబాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ మెంబర్ పాంపటి శ్రీకాంత్, కంకటి శ్రీనివాస్, మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు, అవినీతి లేనప్పటికీ కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇటువంటి కుయుక్తులు పన్నుతుందని బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ ,కక్షపూరిత రాజకీయాలకు చేయడం ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్,మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్,జాగృతి మండల అధ్యక్షుడు బొంగోని వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోలోజు రమేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరేష్,వివిధ గ్రామాల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు మెరుగు మణికంఠ,పిట్టల అరుణ్ కుమార్,మద్దూరి కుమారస్వామి,గడ్డం అజయ్,సోషల్ మీడియా వారియర్స్ గడ్డం శ్యామ్, జీల రాజు వినయ్,కొండ్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో పని చేసి అభివృద్ధిలో జిల్లాను ముందుంచుదాం

## - జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అధికారులందరి సమష్టి కృషితో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ క్షేమఫలాలు అందించడంలో జిల్లాను ముందు వరసలో ఉంచుదామని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ గా బి. సత్య ప్రసాద్ బాధ్యతలు చేపట్టి సోమవారానికి విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్ కు జిల్లా ఉన్నత అధికారులు, కలెక్టరేట్, వివిధ శాఖల ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందజేశారు. ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ను పరదర్శకంగా అమలు చేస్తున్నామని అన్నారు భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో అధికారులు పని చేయాలన్నారు. సమన్వయము తో అధికారులతో పని చేయాలన్నారు అదనపు కలెక్టర్ బి. ఎస్. లత మాట్లాడుతూ కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తన మెళకువలు, త్రికరణ శుద్ధి, ఏకాగ్రత, ప్రతి పనిలోనూ నిర్దిష్టంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడంలో కనబరిచిన ప్రతిభ కారణంగానే జిల్లా అభివృద్ధి పథంలో వెళుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, డిపిఓ మదన్ మోహన్, ఇండస్ట్రియల్ ఎం.జి యాదగిరి కలెక్టరేట్ ఏవో హకీమ్ పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదల పై దృశ్య శ్రవణ మధ్యమాల ద్వారా సీఎం ప్రసంగం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని పలు రైతు వేదికలలో రైతు భరోసా నిధుల విడుదల పై నిజామాబాద్, కోనరావుపేట, బావుసాయిపేట రైతు వేదికలలో దృశ్య-శ్రవణ మాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదల ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) పద్మ, హేమాజీ, రమేష్, సహజ స్రవంతి, శ్వేత, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సిబ్బంది లేక అంగన్వాడీ కేంద్రానికి తాళం

## - ఆరు నెలలుగా మూతబడి ఉన్న అంగన్వాడీ కేంద్రం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని కొలనూర్ లో అంగన్వాడీ కేంద్రంలో టీచర్, ఆయా లేని కారణంగా గత ఆరు నెలల నుండి అంగన్వాడి కేంద్రం మూతపడి ఉంది.అంగన్వాడీ కేంద్రం పరిధిలో దాదాపు 20 నుంచి 30 మంది ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీ మహిళలకు ఉన్నారని, వారికి అంగన్వాడి కేంద్రం ద్వారా అందే సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పీఎం పోషణ్, సప్లమెంటరీ న్యూట్రిషన్ స్కీం ద్వారా మహిళలు, చిన్నపిల్లల్లో పోషకాహార లోపాన్ని, రక్తహీనత రూపుమాపేందుకు ఈ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉత్తమమైన సేవలు అందిస్తున్న సేవలు కూడా గ్రామ ప్రజలకు సేవలు అందడం లేదు.కేవలం సిబ్బంది లేకపోవడంతో గత ఆరు నుంచి ఏడు నెలలుగా గ్రామంలోని అంగన్వాడీ 2 కేంద్రం మూతపడి ఉందని . వెంటనే జిల్లా కలెక్టర్, సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టులు భర్తీ చేసి అంగన్వాడీ కేంద్రాన్ని తెరిచేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - దేశానికే ఆదర్శంగా రెండు లక్షల రుణమాఫీ
## - వ్యవసాయాన్ని పండగల చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి ఇందుర్తి గ్రామంలో సోమవారం రోజున రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.సోమవారం రోజున చిగురుమామిడి ఎంపీడీవో బాసం మధుసూదన్,ఎంపీఓ బండ రాజశేఖర్ రెడ్డితోపాటు రైతులు, కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని కాంగ్రెస్ నాయకులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు మరోసారి రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలు సంబరాలు నెలకొన్నాయని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో సంతోషంగా ఉన్నారని వారు గుర్తు చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సతీష్,ప్రణయ్,ఇందుర్తి పంచాయతీ కార్యదర్శి సుమంత్, కాంగ్రెస్ నాయకులు చింతపూల నరేందర్ పటేల్,పూదరి వేణుగోపాల్,వంటకాల సంపత్ రెడ్డి,ఏంౘ్ర అనిల్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు,మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి,చింతపూల నాగయ్య,చిట్యాల బాల్ రెడ్డి, కూన వెంకటేష్, పచ్చిమట్ల జగన్,అందే సురేష్, మహమ్మద్ బాబు మియా,కాత తిరుపతి, చింత పూల సాయన్న, గజ్జేల రాములు,కంది శ్రీనివాస్ రెడ్డి,చెప్యాల సంతోష్,ఇందుర్తి,రామంచ, ముల్కనూర్, ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లే, గ్రామల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలు విహారయాత్రలకు ప్యాకేజీని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి

## - డిపో మేనేజర్ మనోహర్

**సూర్య కోరుట్ల రూరల్**



పుణ్యక్షేత్రాల దర్శనార్థం విహారయాత్రల వెళ్లే భక్తుల కోసం టీజీఎస్ ఆర్టీసీ టూర్ ప్యాకేజీ టూర్లను కోరుట్ల డిపో నుండి నడపడానికి సిద్ధంగా ఉన్నామని డిఎం మనోహర్ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు ఇలాంటి సదా అవకాశాన్ని పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ కోరుట్ల డిపో నుండి యాదగిరిగుట్ట, సురేంద్రపురి, స్వర్ణగిరి, పుణ్య క్షేత్రాలకు తేదీ:27-06-2025, శుక్ర వారం రోజున సూపర్ లగ్జరీ బస్సు బయలు దేరుతున్న దని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని పైన తెలిపిన పుణ్య క్షేత్రాలను దర్శనం చేసుకొని ఆర్టీసీ బస్సులో క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి రావాలని కోరడం జరిగింది. పుణ్యక్షేత్రాలకు కాకుండా భక్తులకు అనుకూలమైన ప్రదేశాలు విహారయాత్రలకు కూడా బస్సులను వినియోగించుకోవచ్చని 30 మంది ప్రయాణికులు ప్రయాణానికి సిద్ధమైతే వెంటనే బస్సులను ఏర్పాటు చేస్తామని ప్రయాణికులు ఉంటే మరి ఇంటి వద్దకే వద్దకే బస్సును పంపించడానికి ఏర్పాట్లు చేస్తామని, విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రయాణా నికి వెళ్లే ప్రయాణికులు ఈ చరవాణి నెంబర్లకు ఫోన్ చేసి రిజర్వేషన్స్ సౌకర్యాన్ని 7382848451, 9963961503, 9440485576, సద్వినియోగం చేసుకోవాలని డిఎం మనోహర్ తెలిపారు.

# సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

## - మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

**సూర్య,రాయికల్**




సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం,కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 138 మందికి కంటి పరీక్షలు చేయగా,56మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్‌కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుముల గ్రామాల్లో విస్తరించాలన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 2836 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం శ్రీని ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్ముల ఆది రెడ్డి,కట్కాం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్,బెక్కం తిరుపతి,టెక్నీషియన్ ప్రభాకర్,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,గ్రామీణ వైద్యులు ఆడెపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



జిల్లా జర్నలిస్ట్ సంఘం టీయూడబ్ల్యూజే (ఐజెయూ) ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన మెట్రో దిన పత్రిక జర్నలిస్ట్ మల్యాల రమేష్ గౌడ్‌కు రాష్ట్ర గౌడ్ సంఘం ఆత్మీయ సన్మానం చేశారు. ఈ మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పాల్గొని శాలువా కప్పి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్‌లు పీవీ రావు, బుర్ర తిరుపతి గౌడ్, జిల్లా జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి జ్యోతుల ప్రవీణ్, ఈసీ మెంబర్ చింతం కిరణ్, సభ్యులు చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, పోలు మధుకర్, సురేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఆవునూరి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా సోమవారం ఆయన కుటుంబాన్ని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొన్నాయిటెంకం శివరామకృష్ణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండ్ర సురేష్, ఇనుగాల రాజయ్య, పాల రాజేశం, ఇనుగాల రాములు, తాండ్ర కృష్ణ, తాండ్ర రాకేష్, ఇనుగాల లోకేష్, సోన్నాయిటెంకం ప్రేమ్ సాగర్, మెట్టు లక్ష్మణ్, ధారంగుల రాజ్ కుమార్, తాండ్ర ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు న్యావనంది శేఖర్ పటేల్

**సూర్య - కథలాపూర్**



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవిలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు న్యావనంది శేఖర్ పటేల్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆత్యాధిక జనాభా కలిగి ఉన్న మున్నూరు కాపు వర్గానికి మంత్రి వర్గంలో చోటు లేకపోవడం అవమానించడమేనని అన్నారు. ఇప్పటికైనా త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మున్నూరు కాపు వర్గానికి చెందిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానంను కోరారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మహాసభకు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఆహ్వానం

**సూర్య జగిత్యాల**



జిల్లా కేంద్రంలో ఈనెల 18వ తేదీ బుధవారం జరగ నున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగి త్యాల జిల్లా 3 వ మహాసభకు హాజరు కావాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డికి టీడబ్ల్యూజేఎఫ్ సమన్వయ కమిటీ సభ్యులు ఆహ్వానం అందించారు.ఈ మేరకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని జగిత్యాలలోని ఆయన నివాసంలో నాయ కులు సోమవారం కలిసి మహాసభలో పాల్గొనాలని ఆహ్వానపత్రికను అందించారు.రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తో పాటు ఇతర రాష్ట్ర బాధ్యులు, జగిత్యాల జిల్లాలోని సభ్యులు పాల్గొంటారని వారు జీవన్ రెడ్డి కీ వివరించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు తాటిపర్తి విజయలక్ష్మి, గిరి నాగభూషణం, భోగ శ్రావణి, ఆడువాల జ్యోతి లనుమహాసభలకు ఆహ్వానిస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పేర్కొ న్నారు.దేవిశ్రీ గార్డెన్లో బుధవారం ఉదయం 11 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని ప్రాథమిక సభ్యులు సకాలంలో హాజరు కావాలని జిల్లా అధ్యక్షులు ఎన్. జైపాల్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ధ్యావర సంజీవ రాజు, ఎన్నం కిషన్ రెడ్డి, ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్, రాగం రమేష్‌లు కోరారు.

# శుభాకాంక్షలు తెలిపిన పెంచికల్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన టీయుడబ్ల్యూజే జిల్లా కార్యదర్శిగా ఎంపికైన జబ్బార్ ఖాన్‌ను కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు చొప్పరి శేఖర్, ఐలవేణి మల్లేష్, పల్లె కనకయ్య, ఇరుగురాళ్ల రాజు, చొప్పరి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై, మొదటి సారిగా మంథని నియోజకవర్గానికి వెళుతున్న దుద్దిళ్ళ శ్రీను బాబు ఘన స్వాగతం పలికిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండెటి రాజేశ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరేడి, జాకుల దామోదర్,అనుమ రాములు, మెరుగు, దేవానపల్లి చక్రపాణీ సారాయ నాయక మెతుకు అవినాష్ ప్రశాంత్ ఆప్సర్ కుమార్ సన్మానించారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దుద్దిళ్ల శ్రీనుబాబు కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేసి స్వీట్లు తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ మంజూరు

**సూర్య, రాజంపేట**

రాజంపేట మండలంలోని తలమడ్ల క్లస్టర్ రైతు వేదికకు నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ మంజూరు చేయడం జరిగింది. ఈ యూనిట్ ద్వారా రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో మాట్లాడి పంటల సమస్యలకు సంబంధించి సలహాలు, సూచనలు పొందగలుగుతారు. సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న



ఈ చర్య రైతులకు ఎంతో ఉపయుక్తంగా మారనుంది.సోమవారంనాడు ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారంలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. తలమడ్ల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఏడీఏ మేడం అపర్ణ, తలమడ్ల తాజా మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాములు, కృష్ణారావు, వెంకటరెడ్డి, శ్రావణ్ రెడ్డి, సాయి బాబా, రవీందర్ రెడ్డి, తలమడ్ల క్లస్టర్ గ్రామాల రైతులు, ఏఈవో బాలకిషన్, గ్రామ కారోబార్ సృజన్ పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో విద్యార్థుల దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్రంలోని హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూళ్లలో ప్రవేశానికి ఎంపిక పోటీలు నాలుగో తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కమాన్ పూర్ మండలం ఎంఈవో ఇల్లందుల విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక విధానం మూడు అంచెల్లో ఉంటుందని, ఈ నెల 18న జడ్పీహెచ్ఎస్ కమాన్ పూర్ పాఠశాల లో మండల స్థాయి క్రీడా పోటీలు జరుగుతాయని చెప్పారు. ఇందులో ఎంపికైన విద్యార్థులకు 23 నుంచి 26వ తేదీ వరకు జిల్లాస్థాయిలో, అందులో ఎంపికైతే రాష్ట్రస్థాయిలో జూలై 1 నుంచి 5 వరకు సెలక్షన్ జరుగుతుందని పేర్కొన్నారు. హకీంపేటలో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు, కరీంనగర్ లో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు, ఆదిలాబాద్లో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు.. మొత్తంగా 120 సీట్లు ఉన్నాయన్నారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్నింగ్, 6x 10 మీటర్ల షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు వంటి తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులు tgss.telangana.gov.in వెబ్ సైట్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.. ఇందులో పాల్గొన్నవారు వయసు ధ్రువీకరణ పత్రం ,ఆధార్ కార్డు మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ ,4వ తరగతి సర్టిఫికెట్ వెంట తీసుకురావాలని మరియు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయవలెను.(1-9-2016 నుంచి 31-08-2017) మధ్య జన్మించిన వారే ఉండాలి. గమనించగలరు,కావున అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు .విద్యార్థులు tgss.telangana.gov.in వెబ్ సైట్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 90148 26714 ఈ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## భూ భారతి తో భూ సమస్యలకు చెక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



భూ భారతి తో భూ సమస్యలకు చెక్ పెట్టడం జరుగుతుంది అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. కమాన్ పూర్ మండలంలోని పేరపల్లి గ్రామపంచాయతీ లో భూభారతి గ్రామసభను నిర్వహించారు. ఇందులో మొత్తం భూ సమస్యలపై 27 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం భూభారతి ప్రవేశపెట్టిందని దానికి అనుగుణంగానే దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న భూముల సమస్యను భూభారతి ద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గిదవార్ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ దూస సతీష్, ఏఎస్ఐ ఖలీల్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్ గోస్కుల రజిత, శ్రీనివాస్, రంజిత్, రాజేందర్, రికార్డర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కట్ల కుమార్, ధరణి ఆపరేటర్ ప్రదీప్, మీసేవ ఆపరేటర్ తోట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ముదిరాజుల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయాలని పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్ రాష్ట్ర మంత్రి వాకటి శ్రీహరి ముదిరాజు ను కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాదులో పిల్లి శేఖర్ తో పాటు పలువురు మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసి పూల బోకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముదిరాజులను గ్రూప్ డి నుండి ఎ కలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు . అలాగే ప్రతి మత్స్య కార్మికునికి ఇన్సూరెన్స్ తో పాటు ఇందిరమ్మ గృహాలను ఇప్పించాలని మంత్రిని కోరారు. దారిద్ర రేఖ కు దిగువనున్న ముదిరాజులను పలు ప్రభుత్వ పథకాలు అందజేయాలని కోరారు. ఆయన వెంట మన తెలంగాణ ఫిషరీస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు యాదరాజు ముదిరాజ్ విసిరి సొసైటీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఐతర వేణి కొమురయ్య ముదిరాజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ట్రస్టు ద్వారా పేదలకు సహాయం చేస్తాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా పేదలకు సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ బాధ్యులు మహమ్మద్ ఫయాజ్ అన్నారు. సోమవారం రామగిరి మండలంలోని చందనాపూర్ లో కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ చైర్మన్ వినోద్ కుకునూరు పుట్టినరోజు సందర్భం గా చందనాపూర్ జిల్లా స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ పేదవారికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు చేయూతనిచ్చే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే బడి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫయాజ్ తో పాటు రాహుల్ గఫూర్ సిద్దు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన రైతు బర్ల కొమురయ్య వ్యవసాయ సాగుబడి కొరకు నూతన ట్రాక్టర్ వాహనాన్ని కొనుగోలు చేయగా ఆయన కోరిక మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు సోమవారం నూతన వాహనాన్ని నడిపి ప్రారంచారు.హర్షం వ్యక్తం చేసిన రైతు కొమురయ్య శ్రీను బాబుకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దాసరి శివ, తోట చంద్రయ్య, అరెల్లి కొమురయ్య, వైనాల రాజు, ముస్త్యాల శ్రీనివాస్, కాటం సత్యం, రమేష్, బంకు మల్లేష్ పాల్గొన్నారు.

## సింగరేణి లో యోగా శిక్షణ పై బూట్ క్యాంపులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు జూన్ 16 నుంచి 20వ తేదీ వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా శిక్షణ బూట్ క్యాంపులు నిర్వహించారు. జీఎం కార్యాలయాల లో పనిచేస్తున్న ఉద్యోగులు యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంలు కొలిపాక నాగేశ్వరరావు, బండి వెంకటయ్య, డి.లలిత్ కుమార్, మునిగంటి శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ ను కలిసిన మాజీ జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు

**సూర్య, నిజాంసాగర్**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిషత్ మాజీ జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు కలిశారు. ఫార్ములా వన్ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ అధికారులు కేటీఆర్ కు నోటీసు ఇవ్వడంతో సోమవారం విచారణకు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను మాజీ జడ్పీ చైర్మన్ కలిశారు .

## ప్రజల వద్దకే పోలీస్

**సూర్య- నవీపేట్:**



జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సోమవారం మండలంలో గల అబ్బాపూర్ (ఎం) గ్రామంలో పోలీస్ డ్యూటీలో భాగమైన రోల్ కాల్ నిర్వహించి ప్రజలతో మాట్లాడడం జరిగింది. గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులతో ఎస్సై వినయ్ కుమార్ చర్చించారు. సిపి ఆదేశాల మేరకు గ్రామ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థలు దృఢంగా చేయడానికి ప్రతి ఒక్క గ్రామానికి గ్రామ పోలీస్ అధికారిని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే పోలీస్ స్టేషన్ కి రావడానికి భయపడకుండా ధైర్యంగా మధ్యవర్తులు లేకుండా రావాలని తెలియజేశారు. ఇక నుంచి ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రం రోజు రెండు గ్రామాలను పోలీసులు సందర్శించడం జరుగుతుందని తెలిపారు.

## రైతు భరోసా వ్యవసాయ పంట సాగుకు ఉపయోగ పడుతాయి

**సూర్య, ఎలిగేడు**



రైతు భరోసా నిధులు పంట సాగు కు ఉపయోగ పడే విధంగా భరోసా నిధులను విడుదల కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ను సోమవారం1031 రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం చేసి దృశ్య శ్రావణం మధ్యమం ద్వారా ప్రారం భించారు. ఎలిగేడు, సుల్తాన్ పూర్, దూలి కట్ట రైతు వేదిక లలో రైతులు తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. రైతు లు పండించే పంటకు పెట్టుబడి రూపనా అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి జగన్మోహన్ రెడ్డి, తహసీల్దార్ యాకన్న, ఎంపీడీఓ భాస్కర్ రావు,పి ఎ సి ఎస్ చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి యం. ఉమాపతి, ఉద్యానవన అధికారి మహేష్, ఏపీఎం సుధాకర్, ఎ ఈ వో లు గణేష్,సురేష్, శరణ్య వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మంథని ఫ్రెండ్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సీపతి బానయ్య

**సూర్య, మంథని**



మంథని పట్టణంలో ఫ్రెండ్స్ క్లబ్ కార్యవర్గాన్ని నూతనంగా ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీపతి బానయ్య, ఉపాధ్యక్షుడిగా మందల సత్యనారాయణ, కార్యదర్శిగా సువర్ణ గణపతి, సంయుక్త కార్యదర్శులుగా కొమరోజు శ్రీనివాస్, మల్లు గోపాల్ రావు, కోశాధికారిగా బిరుదు మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా రావికంటి సతీష్, మెండే రాజయ్య, నరెడ్ల శ్రీనివాస్, ఆకుల రాజబాపు,గట్టు శివశంకర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా విశ్రాంత ఉద్యోగి అష్టదని గంగాధర్, చంద్రుపట్ల సుధాకర్ రెడ్డిలు వ్యవహరించారు. ఫ్రెండ్స్ క్లబ్ అభివృద్ధికి తమ శాయశక్తుల కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రేమానందం సోమవారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన నర్సింగాపురం స్వామి ఇంట్లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి స్వామి అమిర్ శంకర్ రాజు అనే నలుగురిని అదుపులోకి తీసుకున్నమని తెలిపారు. పట్టుబడిన వారి నుంచి రూ. 8200 నగదు, మూడు సెల్ ఫోన్లు, రెండు బైకులు పేకాట ముక్కలు వీరిపై కేసు నమోదు చేశామని ఎక్కడైనా పేకాట స్థావరాలు కొనసాగితే తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.